

PRGI: APTEL/25/A2478

# క్రైం కౌంటర్

webisite:www.crimecounter.in ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం తెలుగు దిన పత్రిక

సంపుటి : 02 సంచిక : 283 గుంటూరు శనివారం 27- 06 - 2026 పేజీలు : 4 వెల. 2/-

రిపోర్టర్లు కావలెను

క్రైం కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో
- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు
కావలెను.

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు
98497 07349, 9966880770

# సమాజానికి ఉపయోగపడే ఆవిష్కరణలకు కృషి చేయాలి

**- ఆంధ్ర యూనివర్సిటీ మాజీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ జీ.నాగేశ్వర రావు**

**- విజ్ఞాన్స్ వర్సిటీలో ఘనంగా ప్రారంభమైన జాతీయస్థాయి కాన్ఫరెన్స్**



**క్రైం కౌంటర్, సబ్ ఎడిటర్** విద్యార్థులు పరిశోధనలపై ఆసక్తి పెంపొందించుకొని సమాజానికి ఉపయోగపడే ఆవిష్కరణలకు కృషి చేయాలని ఆంధ్ర యూనివర్సిటీ ప్రొఫెసర్ జీ.నాగేశ్వర రావు పిలుపునిచ్చారు. గుంటూరు జిల్లా చేబ్రోలు మండలం వడ్లమూడిలోని విజ్ఞాన్స్ యూనివర్సిటీలో స్కూల్ ఆఫ్ అప్లైడ్ సైన్స్ అండ్ హ్యుమానిటీస్ విభాగంలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ కెమిస్ట్రీ ఆధ్వర్యంలో అనుసంధాన్ నేషనల్ రీసెర్చ్ ఫౌండేషన్ (ఏఎన్ఆర్ఎఫ్) ఆర్థిక సౌజన్యంతో "రీసెంట్ అడ్వాన్సెస్ ఇన్ డిజైనింగ్ అండ్ సస్టేనబుల్ డెవలప్‌మెంట్ ఆఫ్ స్మాల్ మాలిక్యూల్స్ ఫర్ ఫ్యార్మాస్యూటికల్ అండ్ ఆప్టోఎలక్ట్రానిక్ అప్లికేషన్స్'' అనే అంశంపై రెండు రోజుల పాటు నిర్వహించనున్న జాతీయ స్థాయి సదస్సును శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన నిర్వహించి సదస్సుకు సంబంధించిన సావనీర్‌ను ఆవిష్కరించారు.

కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆంధ్ర యూనివర్సిటీ మాజీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ జీ.నాగేశ్వర రావు మాట్లాడుతూ ప్రకృతిలో జరిగే సహజ ప్రక్రియలను అనుకరిస్తూ పర్యావరణ హిత రసాయన సాంకేతికతలను అభివృద్ధి చేయాల్సిన అవసరాన్ని వివరించారు. పరిశ్రమల్లో ఉత్పత్తి అయ్యే విషపూరిత రసాయనాల ప్రభావాన్ని తగ్గించే దిశగా రసాయన శాస్త్రవేత్తలు కీలక పాత్ర పోషించాలని సూచించారు. అలాగే, భవిష్యత్తులో స్వచ్ఛ ఇంధన ఉత్పత్తి మరియు పర్యావరణ

2 లో



**ఈరోజు ఉదయం మన మిత్రుడు స్టాలిన్ కొక్కిరిగడ్డ క్రైమ్ కౌంటర్ తెలుగు దినపత్రికకు న్యాయ సలహాదారుడుగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా గుంటూరు లోని స్టేట్ హెడ్ ఆఫీస్ లో చిరు సత్కారం.**

**నన్ను నమ్మి కొన్ని బాధ్యతలు అప్పగించిన C.E.O గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను**

# సత్తెనపల్లి "ప్రగతి రథసారథులు"

- కన్నా 'మార్గదర్శనం'.. డీఎన్ఆర్ 'క్రియాశీలం'
- చెక్కుచెదరని బంధం.. కేడర్‌కు కొండంత అండ
- ఆదేశం ఆయనది.. ఆచరణ ఈయనది
- కార్యకర్తలకు కవచంలా 'డీఎన్ఆర్.. ట్రస్ట్ సేవలో మార్కు
- గ్రూపు రాజకీయాలకు చెక్.. కేడర్‌లో కొత్త జోష్
- సత్తెనపల్లి రాజకీయాల్లో సరికొత్త అధ్యాయం



**సత్తెనపల్లి నియోజకవర్గంలో రాజకీయం మునుపటి కంటే భిన్నమైన మలుపు తిరిగింది.. ఒకప్పుడు వర్గ విభేదాలు, అంతర్గత కుమ్ములాటలతో వార్తల్లో నిలిచిన ఈ నియోజకవర్గం ఇప్పుడు అభివృద్ధి, సమిష్టి నాయకత్వానికి కేరాఫ్ అడ్రస్‌గా మారింది.. ఇందుకు ప్రధాన కారణం.. ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ అనుభవం, ద్వితీయ శ్రేణి అగ్ర నేత డీఎన్ఆర్ (దరువూరి నాగేశ్వరరావు) ప్రజాకర్షణ.. ఒకరు వ్యూహకర్తగా దిశానిర్దేశం చేస్తుంటే, మరొకరు క్షేత్రస్థాయిలో ఆ వ్యూహాలను విజయవంతంగా అమలు చేస్తున్నారు.. ఈ 'రామ-లక్ష్మణుల' జోడీ ఇప్పుడు పల్నాడు రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది..**

**క్రైం కౌంటర్, సబ్ ఎడిటర్ (గుంటూరు రమేష్)**

## నాయకత్వ' సూత్రం.. 'కార్యకర్త' క్షేమం

దశాబ్దాల రాజకీయ అనుభవం, వివాద రహిత శైలి, అందరినీ కలుపుకుపోయే తత్వంతో కన్నా లక్ష్మీనారాయణ నియోజకవర్గానికి పెద్ద దిక్కుగా మారారు. రామరాజ్యంలో ప్రజల కష్టాలను ఆలకించినట్లుగానే, కన్నా నిరంతరం ప్రజల మధ్య ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి పెద్దపీట వేస్తున్నారు. నియోజకవర్గంలో శాంతిభద్రతలకు, అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ ఒక ఉన్నతమైన రాజకీయ పంథాను చూపిస్తున్నారు.

?శ్రీరాముడి ఆజ్ఞను శిరసావహించి, ఆయన వెంటే నడిచిన లక్ష్మణుడి తరహాలోనే సత్తెనపల్లిలో డి.ఎన్.ఆర్ పాత్ర సాగుతోంది. కన్నా ఆలోచనలకు, ఆశయాలకు క్షేత్రస్థాయిలో రూపకల్పన చేసే బాధ్యతను డి.ఎన్.ఆర్ భుజానికెత్తుకున్నారు. కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా తక్షణమే స్పందిస్తూ, కన్నాకు నమ్మకమైన సైనికుడిగా, నియోజకవర్గ ద్వితీయశ్రేణి శ్రేణులకు దిక్సూచిగా నిలుస్తున్నారు. సాధారణంగా పెద్ద



నాయకులు ఉన్న చోట ద్వితీయ శ్రేణి నాయకత్వం ఎదగడం కష్టమనే టాక్ ఉంటుంది. కానీ కన్నా తన హుందాతనంతో డీఎన్ఆర్‌కు పూర్తి స్వేచ్ఛను ఇచ్చారు. ?

## గ్రూపులకు 'బ్రేక్'.. ప్రగతికి జై'

?"గతంలో కార్యకర్తల కష్టాలు నియోజకవర్గంలో ఎవరికి చెప్పుకోవాలో తెలియని పరిస్థితి ఉండేది. కానీ ఇప్పుడు కన్నా లక్ష్మీనారాయణ రూపంలో పెద్ద దిక్కు, డీఎన్ఆర్ రూపంలో దొరికారని అనుకుంటున్నారు. ఈ ఇద్దరు నాయకులు ఒకే వేదికపై, ఒకే మాటపై నిలబడటంతో ప్రత్యర్థులకు సైతం విమర్శించే అవకాశం లేకుండా పోయింది. ?పార్టీ పరంగా గానీ, నియోజకవర్గ అభివృద్ధి పరంగా గానీ ఇద్దరూ చర్చించుకున్న తర్వాతే ముందడుగు వేస్తున్నారు. డీఎన్ఆర్ తన ఉత్సాహంతో యువతను పెద్ద ఎత్తున పార్టీ వైపు ఆకర్షిస్తుంటే, కన్నా తన అనుభవంతో వారికి సరైన మార్గదర్శకత్వం వహిస్తున్నారు. ?గతంలో నాయకుడికి, కేడర్‌కు మధ్య ఉన్న దూరాన్ని డీఎన్ఆర్ విజయవంతంగా భర్తీ చేశారు. కన్నా లక్ష్మీనారాయణ క్యాంప్ ఆఫీస్ ఒక ప్రజా దర్బార్‌లా మారితే, డీఎన్ఆర్ నివాసం కార్యకర్తల సమస్యల పరిష్కార వేదికగా మారింది. ఒకరు 'రాముడి'లా ధర్మ రక్షణ చేస్తుంటే, మరొకరు 'లక్ష్మణుడి'లా సేవలోనే పరమార్థం వెతుక్కుంటున్నారు.

## 'ట్రస్ట్ సేవ'లో డీఎన్ఆర్ మార్కు

రాజకీయం అంటే కేవలం ఓట్లు, సీట్లు మాత్రమే కాదు.. ప్రజల కష్టాల్లో పాలుపంచుకోవడమేనని నిరూపిస్తున్నారు సత్తెనపల్లి నియోజకవర్గ అగ్ర నాయకుడు డి.ఎన్.ఆర్. ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ ఆశయాలు, మార్గదర్శకత్వానికి అనుగుణంగా ఏర్పాటైన 'డీఎన్ఆర్ చారిటబుల్ ట్రస్ట్' ప్రస్తుతం సత్తెనపల్లి నియోజకవర్గంలో ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికీ ఒక భరోసాలా మారింది. పార్టీలకు, కులమతాలకు అతీతంగా ట్రస్ట్ అందిస్తున్న సేవలు స్థానికంగా ప్రశంసలు అందుకుంటున్నాయి.? రాజకీయాల్లో ఆదర్శాలు కరువవుతున్న తరుణంలో, సత్తెనపల్లిలో కన్నా లక్ష్మీనారాయణ, డి.ఎన్.ఆర్ ల మధ్య ఉన్న ఈ పరస్పర గౌరవం, అనుబంధం కార్యకర్తల్లో కొత్త ఆశలను రేకెత్తిస్తోంది. ఈ 'రామ-లక్ష్మణుల' జోడీ ఇలాగే కొనసాగుతూ సత్తెనపల్లిని అభివృద్ధి పథంలో మరింత ముందుకు తీసుకెళ్లాలని నియోజకవర్గ ప్రజలు ఆకాంక్షిస్తున్నారు.








గుంటూరు, ప్రకాశం, విజయవాడ, కాకినాడ, అనంతపూర్, కడప ఎడిషన్లతో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ వ్యాప్తంగా వెలువడుతున్న క్రైం కౌంటర్ దినపత్రికలో వ్యాపార ప్రకటనలకు సంప్రదించండి. 9849707349

# మాచర్ల వద్ద ఘోర ప్రమాదం..

- ఆగివున్న లారీని ఢీకొన్న తుఫాన్
- నలుగురు హైదరాబాదీలు మృతి
- ఘటనకు నిద్రమత్తే కారణమా..? ఓవర్ స్పీడా..??







**క్రైం కౌంటర్, సబ్ ఎడిటర్** పల్నాడు జిల్లా, మాచర్ల సమీపంలోని నగరవనం వద్ద శుక్రవారం తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. హైదరాబాద్ నుంచి పామూరుకి వెళుతున్న తుఫాన్ వాహనం, రోడ్డుపై ఆగి ఉన్న లారీని వేగంగా వచ్చి బలంగా ఢీకొట్టింది. తుఫాన్ వాహనంలో మొత్తం 13 మంది ప్రయాణిస్తుండగా, ఈ దుర్ఘటనలో నలుగురు అక్కడికక్కడే మృతి చెందారు. పలువురికి తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను సమీప ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసిన పోలీసులు ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు కొనసాగిస్తున్నారు. ఇదిలా ఉండగా ఈ ఘోర రోడ్డు ప్రమాదానికి నిద్రమత్తు కారణం కావచ్చునని స్థానికులు భావిస్తున్నారు. మరికొందరు అతి వేగమే ప్రమాదానికి కారణం కావచ్చని అనుకుంటున్నారు. స్థానికుల వివరాల ప్రకారం.. బంధువులు మృతి చెందడంతో తుఫాను వాహనంలో పామూరు వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ఈ ఘటన స్థానికంగా తీవ్ర విషాదం కలిగించింది. మృతులు హైదరాబాద్‌కు చెందిన కదిరి వెంకటేశ్వర్లు, కదిరి శారద, పిడుగు సత్యనారాయణ, పిడుగు అంజలి గా గుర్తించారు. మరోవైపు ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# సమాజానికి ఉపయోగపడే ఆవిష్కరణలకు కృషి చేయాలి



పరిరక్షణలో కృత్రిమ కిరణజన్య సంయోగక్రియ ప్రాధాన్యాన్ని వివరించి, ప్రకృతిని ఆదర్శంగా తీసుకుని పరిశోధనలు చేపట్టాలని పిలుపునిచ్చారు. కార్యక్రమానికి మరో ముఖ్య అతిథిగా హాజరైన హైదరాబాద్ విశ్వ విద్యాలయానికి చెందిన ప్రొఫెసర్ అఖిల్ కుమార్ సాహూ మాట్లాడుతూ, అరటి, మొక్కజొన్న వంటి స్థానికంగా లభించే పంటల ద్వారా బయోఎథనాల్ ఉత్పత్తి చేసే అవకాశాలను వివరించారు. స్థానిక వనరులను సమర్థవంతంగా వినియోగిస్తూ సుస్థిర అభివృద్ధికి దోహదపడే పరిశోధనలు చేపట్టాలని పరిశోధకులకు సూచించారు.

మరొక ముఖ్యఅతిథిగా హాజరైన హైదరాబాద్ లోని ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీకి చెందిన డా. కె. సురేష్ బాబు మాట్లాడుతూ, సహజసిద్ధ ఉత్పత్తులు వాటి సంశ్లేషణ, శుద్ధీకరణ మరియు ఔషధ, పారిశ్రామిక రంగాల్లో వాటి అనువర్తనాలపై విస్తృతంగా ప్రసంగించారు. సదస్సులో భాగంగా సింథసిస్, స్ట్రక్చరల్ మాడిఫికేషన్, బయో యాక్టివ్ మాలిక్యూల్స్, ఆర్గానోమెటాలిక్ కెమిస్ట్రీ, మెటీరియల్ కెమిస్ట్రీ, నేచురల్ ప్రొడక్ట్స్, మెడిసినల్ మరియు ఫార్మాస్యూటికల్ కెమిస్ట్రీ, పాలిమర్ కెమిస్ట్రీ, గ్రీన్ కెమిస్ట్రీ, బయో కెమిస్ట్రీ, పర్యావరణ కెమిస్ట్రీ, కంప్యూటేషనల్ కెమిస్ట్రీ వంటి అనేక అంశాలపై చర్చలు నిర్వహించారు. అనంతరం ముఖ్య అతిథులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఐఐటీ హైదరాబాద్ కి చెందిన ప్రొఫెసర్ జి.సత్యనారాయణ, ఐఐటీ తిరుపతికి చెందిన డా. పార్థసారథి గండీపన్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ప్రవీణ్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ






**క్రైంకౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు నియోజకవర్గం :** తమ సోదరులు భాష్యం రామకృష్ణ రాజ్యసభ సభ్యులుగా ఢిల్లీలో ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంలో పెద్దకూర నియోజకవర్గ శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ ఆధ్వర్యంలో గుంటూరులో భారీ ర్యాలీ శుక్రవారం నిర్వహించారు. భాష్యం రామకృష్ణ ఢిల్లీ నుండి గుంటూరు విచ్చేసిన సందర్భంగా ఈ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పత్తిపాడు శాసనసభ్యులు బూర్ల రామాంజనేయులు , గుంటూరు ఈస్ట్ ఎమ్మెల్యే నజీర్ అహ్మద్ , గుంటూరు వెస్ట్ ఎమ్మెల్యే గల్లా మాధవి మరియు తెలుగుదేశం పార్టీ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కలాం ఆశయాలను కొనసాగించాలి:

## డాక్టర్ మురళికి 'ఆంధ్ర కలాం' బిరుదు



**వేటపాలెం, జూన్ 26 (క్రైమ్ కౌంటర్):** మాజీ రాష్ట్రపతి, భారతరత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం ఆశయాలను ప్రతి ఒక్కరూ కొనసాగించాలని, అప్పుడే దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తుందని బీబీహెచ్ డిగ్రీ కళాశాల విశ్రాంత ప్రిన్సిపాల్ సత్రం మల్లేశ్వరరావు అన్నారు. వేటపాలెం రోటరీ క్లబ్‌లో శుక్రవారం నిర్వహించిన సన్మాన సభలో విశ్రాంత డీఆర్‌డీవో శాస్త్రవేత్త డాక్టర్ అందె మురళీ వరప్రసాద్‌కు 'ఆంధ్ర కలాం' బిరుదును ప్రదానం చేశారు. ఈ సందర్భంగా మల్లేశ్వరరావు మాట్లాడుతూ, డాక్టర్ మురళి అబ్దుల్ కలాంతో కలిసి పనిచేసి, ఆయన ఆశయ సాధన కోసం శాస్త్ర విజ్ఞానంపై మండల స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. రచయిత డాక్టర్ బీరం సుందర్‌రావు మాట్లాడుతూ, డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్, డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం దేశం గర్వించదగిన రాష్ట్రపతులని అన్నారు. కలాం నిరాడంబరత, సేవా భావాన్ని డాక్టర్ మురళి ఆచరణలో చూపిస్తున్నారని, ఆయనకు 'ఆంధ్ర కలాం' బిరుదు ప్రదానం చేయడం సముచితమని తెలిపారు.

వేటపాలెం రోటరీ క్లబ్, బట్ట మోహన్‌రావు--పుష్పవల్లి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి రోటరీ క్లబ్ అధ్యక్షుడు ఏ.వి. సురేష్‌బాబు అధ్యక్షత వహించారు. బిరుదు ప్రదాన సన్మాన పత్రాన్ని బట్ట మోహన్‌రావు--పుష్పవల్లి దంపతులు అందజేశారు.

ఈ కార్యక్రమంలో రోటరీ వ్యవస్థాపక అధ్యక్షుడు గొల్లపూడి సీతారాం, శారదా పీఠాధిపతి విశ్వంభరానందగిరి స్వామి, ప్రాజెక్టు చైర్మన్ బట్ట మోహన్‌రావు, కొసనం నాగమాంబ, బండ్ల తారకేష్, వలేటి సుబ్బారావు, ఏ. మాధవీలత, ఏ. ప్రసాద్, ఏ. చంద్రశేఖర్‌రెడ్డి, గోలి దేవేంద్రనాదం, నారాయణ, డాక్టర్ ఉగ్గిరాల మార్కండేయులు, పోలకం చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా పశువుల తరలింపు: వాహనం సీజ్, ఒకరి అరెస్ట్

**జూన్ 26 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** చౌటుప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని తంగడపల్లి క్రాస్ రోడ్ వద్ద శుక్రవారం పోలీసులు అక్రమంగా తరలిస్తున్న 11 పశువులను (4 ఆవులు, 7 ఎద్దులు) పట్టుకున్నారు.?నమ్మదగిన సమాచారంతో హెడ్ కానిస్టేబుల్ కె. రాంబాబు, సిబ్బంది వాహనాల తనిఖీలు చేపట్టగా... కోదాడ నుండి హైదరాబాద్‌లోని బహదూర్‌పురకు మహీంద్రా బొలెరో వాహనంలో (టీూ 29ు 0342) పశువులను తరలిస్తున్నట్లు గుర్తించారు. వాహన డ్రైవర్ ఎస్‌కే అమీర్ (24, కోదాడ)ను అరెస్ట్ చేసి, యజమాని ఎస్‌కే అక్రం సూచనల మేరకు వీటిని తరలిస్తున్నట్లు నిర్ధారించారు. పశువులతో పాటు వాహనాన్ని సీజ్ చేసి, కేసు నమోదు చేసినట్లు చౌటుప్పల్ ఇన్స్పెక్టర్ జి. మన్మథ కుమార్ తెలిపారు.

# ప్రాజెక్ట్ నమన్'తో అమర వీరుల త్యాగానికి శ్రీ సిమెంట్ ఘన నివాళి

## అమర వీరుల కుటుంబాలకు శాశ్వత నివాసం.. శ్రీ సిమెంట్ వినూత్న సిఎస్ఆర్ కార్యక్రమం.

**క్రైమ్ కౌంటర్ : నరసరావుపేట (ప్రతినిధి జి.ఎం.కె. గాంధీ):**–దేశ రక్షణ కోసం ప్రాణత్యాగం చేసిన భారత సాయుధ దళాల అమర వీరుల కుటుంబాలకు అండగా నిలవాలనే సంకల్పంతో శ్రీ సిమెంట్ లిమిటెడ్ చేపట్టిన 'ప్రాజెక్ట్ నమన్' దేశవ్యాప్తంగా ప్రశంసలు అందుకుంటున్న కార్పొరేట్ సామాజిక బాధ్యత (సిఎస్ఆర్) కార్యక్రమంగా కొనసాగుతోంది. అభినందన కృతజ్ఞతలు మాటల్లో కాకుండా చేతల్లో చూపాలనే లక్ష్యంతో ప్రారంభించిన ఈ కార్యక్రమం ద్వారా అమర వీరుల కుటుంబాలకు శాశ్వత గృహ నిర్మాణంలో శ్రీ సిమెంట్ సంస్థ సహకారం అందిస్తోంది.శ్రీ సిమెంట్ చైర్మన్ హెచ్.ఎం. బంగూర్ ఆలోచనల నుంచి రూపుదిద్దుకున్న ఈ కార్యక్రమం దేశం కోసం ప్రాణత్యాగం చేసిన సైనికుల కుటుంబాలకు దీర్ఘకాలిక ప్రయోజనం అందించాలనే లక్ష్యంతో ప్రారంభమైంది. ప్రస్తుతం ఇది దేశవ్యాప్తంగా అమలవుతున్న జాతీయ స్థాయి సిఎస్ ఆర్ కార్యక్రమంగా గుర్తింపు పొందింది. సమాజం పట్ల సంస్థల బాధ్యత కేవలం వ్యాపార కార్యకలాపాలకే పరిమితం కాదని దేశం కోసం త్యాగం చేసిన కుటుంబాల పట్ల కూడా ఉండాలని ఈ కార్యక్రమం ద్వారా శ్రీ సిమెంట్ చాటిచెబుతోంది. 1999 జనవరి 1 నుంచి 2019 జనవరి 1 మధ్య దేశం కోసం అత్యున్నత త్యాగం చేసిన భారత సాయుధ దళాల అమర వీరుల కుటుంబాలకు నూతన గృహాలు నిర్మించేందుకు అవసరమైన సిమెంటును సంస్థ ఉచితంగా అందిస్తోంది. గృహ నిర్మాణ వ్యయాన్ని తగ్గించడం ద్వారా వారి ఆర్థిక భారాన్ని కొంత మేర తగ్గించి భద్రమైన నివాసాన్ని కల్పించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని సంస్థ వెల్లడించింది.ప్రారంభమైన నాటి నుంచి దేశంలోని పలు రాష్ట్రాల్లో వందలాది అమర వీరుల కుటుంబాలు ఈ కార్యక్రమం ద్వారా లబ్ధి పొందినట్లు శ్రీ సిమెంట్ తెలిపింది.సొంతింటి కలను సాకారం చేసుకునే దిశగా అవసరమైన సిమెంటును అందించడం ద్వారా వారి జీవితాల్లో స్థిరత్వం తీసుకురావడంలో సంస్థ కీలక పాత్ర పోషిస్తోంది.ఈ కార్యక్రమం కేవలం నిర్మాణ సామగ్రి పంపిణీతో పరిమితం కాకుండా దేశం కోసం ప్రాణత్యాగం చేసిన సైనికుల త్యాగానికి గౌరవప్రదమైన నివాళిగా నిలుస్తోంది.

అమర వీరుల కుటుంబాలకు అండగా నిలవడం ప్రతి భారతీయుడి సామాజిక బాధ్యత అని వారి త్యాగాన్ని దేశం ఎప్పటికీ మరువవదని శ్రీ సిమెంట్ పేర్కొంది.'ప్రాజెక్ట్ నమన్' ద్వారా ఆ కుటుంబాలకు శాశ్వత సహకారం అందిస్తూ వారి జీవితాల్లో భద్రత, స్థిరత్వం తీసుకురావడానికి కృషి చేస్తున్నట్లు వెల్లడించింది.దేశభక్తి, సామాజిక బాధ్యతను ఆచరణలో చూపిస్తున్న 'ప్రాజెక్ట్ నమన్' వంటి కార్యక్రమాలు ఇతర కార్పొరేట్ సంస్థలకు కూడా ఆదర్శంగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. ఇటువంటి కార్యక్రమాలు అమర వీరుల త్యాగాన్ని చిరస్థాయిగా స్మరించడమే కాకుండా వారి కుటుంబాలకు సమాజం అండగా నిలుస్తుందనే విశ్వాసాన్ని బలోపేతం చేస్తున్నాయి.కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.






# మత్తు పదార్ధాల నిర్మూలనకు చీరాలలో అవగాహన ర్యాలీ






**చీరాల, జూన్ 26 (క్రైమ్ కౌంటర్):** మత్తు పదార్ధాల రహిత సమాజం లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం చేపట్టిన 'నిషా ముక్త్ భారత్ అభియాన్' కార్యక్రమంలో భాగంగా చీరాల వన్‌టౌన్ పోలీసుల ఆధ్వర్యంలో శుక్రవారం భారీ అవగాహన రూట్ మార్చ్ నిర్వహించారు. బాపట్ల జిల్లా ఎస్పీ ఉమా మహేశ్వర్, ఐపీఎస్ ఆదేశాల మేరకు, చీరాల ఎస్‌డీపీఓ మోయిన్ పర్యవేక్షణలో జరిగిన ఈ ర్యాలీ వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ నుంచి ప్రారంభమై అంబేద్కర్ విగ్రహం మీదుగా రైల్వే స్టేషన్ రోడ్డువరకు సాగింది. ఈ సందర్భంగా ఎస్‌డీపీఓ మోయిన్, వన్‌టౌన్ సీఐ జి. సోమశేఖర్ మాట్లాడుతూ యువత గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్ధాలకు దూరంగా ఉండాలని, మత్తు వ్యసనాలు జీవితాలను నాశనం చేస్తాయని పేర్కొన్నారు. సమాజంలో మత్తు పదార్ధాల నిర్మూలనకు పోలీస్ శాఖ చేపడుతున్న చర్యలకు ప్రజలందరూ సహకరించాలని కోరారు. చీరాలను మత్తు పదార్ధాల రహిత సబ్‌డివిజన్‌గా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని తెలిపారు.

ఈ అవగాహన ర్యాలీలో వన్‌టౌన్ పోలీస్ సిబ్బందితో పాటు స్థానిక ప్రజలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని మత్తు పదార్ధాలకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ప్లకార్డులతో ర్యాలీ నిర్వహించారు. ప్రజల భాగస్వామ్యంతో కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

# గ్రీవెన్స్ నిర్వహించిన ఎమ్మెల్యే తెనాలి



**క్రైం కౌంటర్ కోటేశ్వరరావు తాడికొండ నియోజకవర్గం :** గుంటూరు జెకెసి కాలేజీ రోడ్డు లో ఉన్న తాడికొండ నియోజకవర్గ ఎమ్మెల్యే కార్యాలయంలో గ్రీవెన్స్ నిర్వహించి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించిన తాడికొండ శాసన సభ్యులు తెనాలి శ్రావణ్ కుమార్ . రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు ప్రతీ శుక్రవారం గ్రీవెన్స్ నిర్వహిస్తున్నామని, ప్రజా సమస్యలు పరిష్కారమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్ అన్నారు. అనంతరం మండల అధ్యక్షులు, క్లస్టర్ ఇంచార్జిలు ముఖ్య నాయకులతో క్యాడర్ మీటింగ్ నిర్వహించి సర్ కార్యక్రమం పై బూత్ ల వారీగా సమీక్ష చేసారు.

# చీరాల ఎమ్మెల్యే వ్యాఖ్యలపై వైఎస్సార్సీపీ నేతల మండిపాటు

## ప్రతిపక్షం లేదన్న వ్యాఖ్యలు ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధం



**చీరాల,జూన్ 26 (క్రైమ్ కౌంటర్):** బాపట్ల జిల్లా చీరాలలో వైఎస్సార్సీపీ నాయకులు శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య ఇటీవల చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు.

ఈ సందర్భంగా వైఎస్సార్సీపీ పట్టణ అధ్యక్షుడు యాతం మేరీబాబు, గవిని శ్రీనివాసరావు, వాసిమళ్ల వాసు, బొడ్డు సుబ్బారావు, కావూరి రమణారెడ్డి, బత్తుల అనిల్, రాఘవ, కంపా అరుణ్, గుంటూరు ప్రభాకర్, చీమకుర్తి బాలకృష్ణ, గిరి తదితర నాయకులు మాట్లాడుతూ, చీరాలలో ప్రతిపక్షం లేదని ఎమ్మెల్యే చేసిన వ్యాఖ్యలు ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని పేర్కొన్నారు.

రాజకీయంగా వైఎస్సార్సీపీని ఎదుర్కోలేక నిరాధార ఆరోపణలు చేయడం సరికాదన్నారు. టీవీ,8, ఛానళ్ల ద్వారా సంబంధం లేని అంశాలను వైఎస్సార్సీపీకి ఆపాదిస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేయడం బాధ్యతాయుతమైన ప్రజాప్రతినిధికి తగదని విమర్శించారు.

అలాగే, రాష్ట్ర రాజకీయాల్లో సుదీర్ఘ అనుభవం కలిగిన మాజీ ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తిని ఏకవచనంతో సంబోధించడం రాజకీయ హుందాతనానికి విరుద్ధమని పేర్కొన్నారు. సీనియర్ నాయకుల పట్ల మర్యాదగా వ్యవహరించడం రాజకీయ సంస్కృతిలో భాగమని, వ్యక్తిగత విమర్శలకు బదులుగా ప్రజా సమస్యలపై దృష్టి సారించాలని ఎమ్మెల్యేకు సూచించారు.

ప్రజాస్వామ్యంలో అధికార పక్షం, ప్రతిపక్షం రెండూ సమానంగా ముఖ్యమని, అసత్య ప్రచారాలు, రాజకీయ దుష్ప్రచారాలను మానుకుని ప్రజా ప్రయోజనాల కోసం పనిచేయాలని కూటమి నాయకులకు సూచించారు.

ఈ విలేకరుల సమావేశంలో వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఎమ్మెల్యే వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు.

# అన్నమయ్య జిల్లాలో రోడ్డు ప్రమాదం..

## మంత్రి మండిపల్లి దిగ్భ్రాంతి




**క్రైమ్ కౌంటర్ గుంటూరు జిల్లా బ్యూరో** అన్నమయ్య జిల్లాలోని పీలేరు సమీపంలో జరిగిన ప్రమాదంపై రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంలో ముగ్గురు మృతి చెందడం అత్యంత బాధాకరమని అన్నారు. మృతుల కుటుంబాలకు ఆయన ప్రగాఢ సానుభూతి తెలిపారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని జిల్లా అధికారులను ఆదేశించారుబాధితులకు అవసరమైన అన్ని విధాలా సహాయం అందించాలని వారికి సూచించారు. ప్రమాద ఘటనపై ఉన్నతాధికారులతో ఫోన్‌లో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆకాంక్షించారు. అన్నమయ్య జిల్లాలోని పీలేరు సమీపంలో కారు, ఆటో ఢీకున్నాయి. ఈ ఘటనలో ముగ్గురు అక్కడికక్కడే మరణించారు. ఆటోలో ప్రయాణిస్తున్న ఏడుగురు తీవ్రంగా గాయపడ్డారు. స్థానికుల సమాచారం మేరకు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని.. క్షతగాత్రులను పీలేరు ఆసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పీర్ల పండగ ముగించుకుని ఆటోలో వెళ్తున్న కుటుంబంపైకి కారు దూసుకెళ్లింది. ఈ ఘటనలో ముబారక్, మెహరున్ బీ, వాహిద్ అక్కడికక్కడే మరణించారు.

# చిన్నారి రిత్విక హత్య కలచివేసింది.

**బాధిత కుటుంబానికి న్యాయం చేయాలి.**

**రిత్విక హత్య కేసును ఫాస్ట్‌ట్రాక్‌లో విచారించాలి: విశ్వబ్రాహ్మణ సంఘం.**



**క్రైమ్ కౌంటర్ : నరసరావుపేట (ప్రతినిధి:జి.ఎం.కె. గాంధీ)**–కడప జిల్లా పులివెందుల నియోజకవర్గంలోని లింగాల మండలానికి చెందిన నాగవేటి రామాచారి,సృజన దంపతుల నాలుగేళ్ల కుమార్తె రిత్విక పక్కింటి వారి చేతిలో దారుణ హత్యకు గురైన ఘటనపై నరసరావుపేట పట్టణ విశ్వబ్రాహ్మణ సంఘం తీవ్ర దిగ్భ్రాంతి, ఆవేదన వ్యక్తం చేసింది. ఈ అమానుష ఘటన మానవత్వానికే మచ్చ తెచ్చిందని సమాజంలోని ప్రతి ఒక్కరినీ కలచివేసిందని సంఘం నాయకులు పేర్కొన్నారు. అమాయక చిన్నారిపై ఇలాంటి దారుణం జరగడం అత్యంత విషాదకరమని నిందితులను ఫాస్ట్‌ట్రాక్ కోర్టులో విచారించి చట్టప్రకారం అత్యంత కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలా అండగా నిలిచి తగిన ఆర్థిక సహాయం అందించడంతో పాటు న్యాయం జరిగేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. చిన్నారులపై పెరుగుతున్న నేరాలను అరికట్టేందుకు ప్రభుత్వం,పోలీసు శాఖ మరింత అప్రమత్తంగా వ్యవహరించాలని మహిళలు,చిన్నారుల భద్రతకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. గ్రామాలు,పట్టణాల్లో బాలల రక్షణపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అనుమానాస్పద వ్యక్తులు లేదా సంఘటనలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించేలా ప్రజల్లో చైతన్యం కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. చిన్నారి రిత్విక ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ ఆమె కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కేసులో ఎలాంటి రాజకీయ లేదా ఇతర ఒత్తిళ్లకు తావివ్వకుండా పారదర్శకంగా విచారణ జరిపి దోషులకు చట్టం ప్రకారం తగిన శిక్ష విధించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు శిరిపురపు నాగబాబు, చింతలచెరువు గురునాథచారి, అమ్మనబ్రోలు మల్లికార్జునచారి, కోటి నాగాచారి, కోటేశ్వరచారి, భాస్కరాచారి పాల్గొన్నారు.

# పెళ్లి ఇల్లు గుల్ల చేసిన దొంగలు..



**జూన్ 26 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** కూతురు పెళ్లికి కుటుంబ సభ్యులంతా ఫంక్షన్ హాల్‌కు వెళ్లిన సమయంలో గుర్తుతెలియని వ్యక్తి ఇంటి తాళాలు పగలగొట్టి భారీ చోరీకి పాల్పడిన సంఘటన నల్గొండ జిల్లా చిట్యాల మండలంలోని పెద్దకాపర్తి గ్రామంలో జరిగింది. ?బాధితుల కథనం ప్రకారం పెద్దకాపర్తి గ్రామానికి చెందిన శిరస్సు ముత్యాలు తన కూతురు వివాహం కోసం ఈ నెల 25న గురువారం ఉదయమే కుటుంబంతో కలిసి రామన్నపేటలోని ఫంక్షన్ హాల్‌కు వెళ్లారు. వివాహం ముగిసిన అనంతరం సాయంత్రం ఇంటికి తిరిగి వచ్చేసరికి తాళాలు పగలగొట్టి ఉన్నాయి. లోపలికి వెళ్లి చూడగా బీరువాలోని రూ. 5 లక్షల నగదు, రెండు తులాల బంగారం మాయమైనట్లు గుర్తించి బాధితులు లబోదిబోమన్నారు.? పెళ్లి అనంతరం వధూవరుల ఊరేగింపు కోసం హైదరాబాద్ నుంచి ఒక ఈవెంట్ గ్రూప్‌ను పిలిపించారు. చోరీ జరిగిన సమయంలో ఇంటి పరిసరాల్లో ఉన్న సీసీ కెమెరాలను పరిశీలించగా.. ఓ వ్యక్తి అనుమానాస్పదంగా తిరుగుతూ కనిపించాడు. ఆ విజువల్స్ ఆధారంగా చెక్ చేయగా, సదరు ఈవెంట్ గ్రూప్‌నకు చెందిన ఒక వ్యక్తి పెళ్లి తర్వాత కనిపించకుండా పోయినట్లు తెలిసింది. సీసీ కెమెరాలో ఉన్నది అతనేనని గుర్తించిన కుటుంబ సభ్యులు, అతడే దొంగతనానికి పాల్పడి ఉంటాడని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. దీనిపై సమాచారం అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకుని విచారణ జరుపుతున్నారు.

# ప్రతి నాలుగో శనివారం ప్రత్యేక ప్రజావేదిక.

## కలెక్టరేట్‌లో ఎస్సీ, ఎస్టీలు,దివ్యాంగులకు ప్రత్యేక ప్రజా వినతుల స్వీకరణ.




**క్రైమ్ కౌంటర్: నరసరావుపేట (ప్రతినిధి జి.ఎం.కె. గాంధీ):**–ఎస్సీ,ఎస్టీలు, మరియు దివ్యాంగుల సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు జిల్లా యంత్రాంగం ప్రత్యేక చర్యలు చేపడుతోంది. ఇందులో భాగంగా ప్రతి నాలుగో శనివారం నిర్వహించే ప్రత్యేక ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను నేడు స్థానిక కలెక్టరేట్‌లో నిర్వహించనున్నట్లు పల్నాడు జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా తెలిపారు. ఈ వేదికలో ఎస్సీ,ఎస్టీ వర్గాలకు చెందిన ప్రజలు,దివ్యాంగులు తమ వ్యక్తిగత, సామాజిక,సంక్షేమ పథకాలు,భూ సమస్యలు,పెన్షన్లు, విద్య,ఉపాధి,గృహాలు, ఆదాయ,కుల ధ్రువీకరణ పత్రాలు, ఇతర ప్రభుత్వ శాఖలకు సంబంధించిన సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకురావచ్చని పేర్కొన్నారు. అందిన ప్రతి వినతిని నమోదు చేసి సంబంధిత శాఖలకు పంపించి నిర్ణీత గడువులో పరిష్కరించేలా చర్యలు చేపడతామని తెలిపారు. అర్జీదారులు తమ ఫిర్యాదులకు సంబంధించిన పూర్తి వివరాలతో పాటు అవసరమైన ధ్రువీకరణ పత్రాల ప్రతులను వెంట తీసుకురావాలని కలెక్టర్ సూచించారు. ప్రజలకు న్యాయం త్వరితగతిన అందించడమే ఈ ప్రత్యేక ప్రజావేదిక ప్రధాన ఉద్దేశమని అన్నారు. సామాజికంగా వెనుకబడిన వర్గాలకు ప్రభుత్వ సేవలు మరింత చేరువ కావడంతో పాటు వారి సమస్యలు ఒకేచోట స్వీకరించి వేగంగా పరిష్కరించేందుకు ప్రతి నాలుగో శనివారం ఈ ప్రత్యేక ప్రజావేదికను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అర్హులైన ఎస్సీ,ఎస్టీలు, దివ్యాంగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కృతిక శుక్లా సూచించారు.

# జైపాల్ ను పరామర్శించిన గజ్జల సుధీర్ భార్గవ్ రెడ్డి




క్రైం కౌంటర్ కోటేశ్వరరావు సత్తెనపల్లి నియోజకవర్గం : చిలక జైపాల్ ను పరామర్శించిన సమన్వయకర్త డాక్టర్ గజ్జల .
సత్తెనపల్లి లోని ప్రైవేట్ హాస్పటల్ నందు చికిత్స తీసుకుంటున్న సత్తెనపల్లి రూరల్ మండలం ధూళిపాళ్ల గ్రామానికి చెందిన రాష్ట్ర వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ సంయుక్త కార్యదర్శి చిలక జయపాల్ ను పరామర్శించారు సత్తెనపల్లి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవ రెడ్డి .
ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రాయపాటి పురుషోత్తమ రావు, నల్లబోతు శివన్నారాయణ, ఎలమంద, కుశాల్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వివాహ మహోత్సవంలో పాల్గొన్న సుధీర్ భార్గవ్ రెడ్డి



క్రైంకౌంటర్ కోటేశ్వరరావు సత్తెనపల్లి నియోజకవర్గం : వెల్లటూరి వారి వివాహ కార్యక్రమంలో పాల్గొన్న సమన్వయకర్త డాక్టర్ గజ్జల .సత్తెనపల్లి రూరల్ మండలం లక్కరాజు గార్లపాడు గ్రామంలో వెల్లటూరి మరియదాసు మరియమ్మ ల కుమార్తె స్వప్న వివాహ కార్యక్రమంలో పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు సత్తెనపల్లి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవ రెడ్డిఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రాయపాటి పురుషోత్తమరావు, కళ్ళం విజయభాస్కర్ రెడ్డి, సంకటి శ్యామ్సన్, నల్లబోతు శివన్నారాయణ, జొన్నలగడ్డ కోటేశ్వరరావు, గోపుదేసి శివయ్య, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వెంకటాపూర్‌లో పిడుగు విషాదం.. యువకుడు మృతి, మరొకరికి తీవ్ర గాయాలు



జూన్ 26 (క్రైమ్ కౌంటర్ న్యూస్): సదాశివపేట మండలం వెంకటాపూర్ గ్రామంలో శుక్రవారం మధ్యాహ్నం కురిసిన భారీ వర్షంలో పిడుగు పడడంతో విషాదం చోటుచేసుకుంది. గ్రామ సమీపంలోని చెరువు కట్ట వద్ద పశువులను మేపుతున్న 25 ఏళ్ల చింతకుంట అనిల్ అక్కడికక్కడే మృతి చెందగా, అతనితో పాటు ఉన్న సిద్ధార్థ తీవ్రంగా గాయపడ్డాడు. గాయపడిన సిద్ధార్థను వెంటనే సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. చిన్న వయసులోనే అనిల్ మృతి చెందడంతో కుటుంబ సభ్యులు, బంధువులు శోకసంద్రంలో మునిగిపోయారు. గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. అనిల్ మృతదేహాన్ని సదాశివపేట ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీకి తరలించగా, ఘటనపై సదాశివపేట ఇన్‌స్పెక్టర్ వెంకటేశం కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# ప్రజాస్వామ్యానికి పునాది ఓటర్ల జాబితానే: అరవింద బాబు.
## ఇంటింటి సర్వేతో అర్హులైన ఓటర్ల నమోదు వేగవంతం చేయాలి

క్రైమ్ కౌంటర్: నరసరావుపేట (ప్రతినిధి జి.ఎం.కె. గాంధీ):-ప్రజాస్వామ్య వ్యవస్థకు ఓటర్ల జాబితా పునాది వంటిదని ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ(ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని పూర్తి పారదర్శకంగా, ఎన్నికల సంఘం నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాలని నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని 25వ వార్డు,5వ వార్డు, ఎన్జీఓఎస్ కాలనీలో జరుగుతున్న ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించి అధికారులకు పలు కీలక సూచనలు చేశారు.ఈ సందర్భంగా బూత్ లెవెల్ అధికారులు (బీఎల్వోలు),బూత్ లెవెల్ ఏజెంట్లు (బీఎల్ఏలు),వార్డు నాయకులు,పార్టీ కార్యకర్తలతో సమావేశమైన ఎమ్మెల్యే ఇంటింటి సర్వే పురోగతి,దరఖాస్తుల స్వీకరణ, పేర్ల చేర్పులు, తొలగింపులు, సవరణలపై సమీక్ష నిర్వహించారు.ప్రతి బూత్ పరిధిలో అధికారులు,పార్టీ ప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తేనే అర్హులైన ఒక్క ఓటరు కూడా జాబితా నుంచి మినహాయించబడకుండా ఉంటారని ఆయన స్పష్టం చేశారు. ఇంటింటికీ వెళ్లి ప్రతి కుటుంబాన్ని ప్రత్యక్షంగా కలుసుకుని అర్హులైన ఓటర్ల వివరాలను నమోదు చేయాలని కొత్తగా 18 సంవత్సరాలు నిండిన యువతను తప్పనిసరిగా ఓటర్ల జాబితాలో చేర్చాలని సూచించారు.అదే సమయంలో మరణించిన వారు, శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు వెళ్లిన వారు,ద్వంద్వ నమోదులు ఉన్న వారి వివరాలను ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు క్షుణ్ణంగా పరిశీలించి మాత్రమే సవరణలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.ఎలాంటి రాజకీయ లేదా వ్యక్తిగత ప్రభావాలకు తావు ఇవ్వకుండా ప్రతి దరఖాస్తును నిష్పక్షపాతంగా పరిశీలించాలని ఎమ్మెల్యే సూచించారు. ఎక్కడైనా సందేహాలు తలెత్తితే సంబంధిత ఆధారాలను పరిశీలించి మాత్రమే నిర్ణయం తీసుకోవాలని ఓటర్ల జాబితాలో చిన్న పొరపాటు కూడా ఎన్నికల ప్రక్రియపై ప్రభావం చూపే అవకాశం ఉన్నందున ప్రతి అంశాన్ని అత్యంత బాధ్యతతో నిర్వహించాలని బీఎల్వోలకు సూచించారు.ఎన్జీఓఎస్



కాలనీలో ఇంటింటి సర్వే నిర్వహిస్తున్న బీఎల్వోల పనితీరును పరిశీలించిన ఎమ్మెల్యే స్థానికులతో మమేకమై ఓటు హక్కు ప్రాధాన్యాన్ని వివరించారు.తమ పేరు ఓటర్ల జాబితాలో ఉందో లేదో ప్రతి ఒక్కరూ స్వయంగా ధృవీకరించుకోవాలని ఏవైనా లోపాలు ఉంటే వెంటనే సవరించుకునేందుకు ఈ ప్రత్యేక సవరణ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.యువత ఓటరు నమోదుపై ప్రత్యేక చొరవ చూపాలని మహిళలు, వృద్ధులు,దివ్యాంగులు సహా అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడంలో ప్రతి ఓటు విలువైనదని ఓటర్ల జాబితా ఎంత ఖచ్చితంగా ఉంటే ఎన్నికల ప్రక్రియ అంత విశ్వసనీయంగా ఉంటుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ప్రత్యేక సవరణ కార్యక్రమం పూర్తయ్యే వరకు అధికారులు అప్రమత్తంగా పనిచేయాలని ప్రజలు కూడా పూర్తి సహకారం అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు శ్రీను, అంకమ్మ చౌదరి,స్థానిక ప్రజాప్రతినిధులు, బూత్ లెవెల్ అధికారులు,పార్టీ కార్యకర్తలు,స్థానికులు పాల్గొన్నారు.

# అనధికారికంగా శ్రీ చక్ర సిమెంట్ ఫ్యాక్టరీ లాక్‌డౌన్.. రోడ్డున పడనున్న కార్మికులు
## ఆందోళనలో శ్రీ చక్ర సిమెంట్స్ కార్మికులు, ఉద్యోగులు





క్రైం కౌంటర్ కారంపూడి పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం కారంపూడి శివారులో ఉన్న శ్రీ చక్ర సిమెంట్ ఫ్యాక్టరీ యాజమాన్యం అకస్మాత్తుగా ప్లాంట్ కార్యకలాపాలను నిలిపివేస్తూ అనధికారికంగా లాక్‌డౌన్ ప్రకటించినట్లు కార్మికులు ఆరోపించారు. ఈ నిర్ణయంతో ఫ్యాక్టరీపై ఆధారపడి జీవనం సాగిస్తున్న వందలాది మంది కార్మికులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. గత మూడు నెలలుగా జీతాలు అందక ఇప్పటికే ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కార్మికులకు యాజమాన్యం తీసుకున్న ఈ నిర్ణయం మరింత సంక్షోభంలోకి నెట్టిందని వారు వాపోయారు. దాదాపు 20 సంవత్సరాలుగా శ్రీ చక్ర సిమెంట్ ఫ్యాక్టరీని నమ్ముకొని విధులు నిర్వహిస్తున్న తమకు ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా ప్లాంట్ ఇకపై నడవదని, పనులు నిలిపివేయాలని చెప్పడం తీవ్ర నిరాశకు గురి చేసిందని పేర్కొన్నారు. ప్రస్తుతం ఉపాధి కోల్పోయి కుటుంబాల పోషణ ఎలా చేయాలనే ఆందోళనలో ఉన్నామని, పిల్లల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. సడన్‌గా ఉద్యోగాలు కోల్పోవడంతో ఎటు వెళ్లాలో, ఏం చేయాలో అర్థం కాని పరిస్థితి నెలకొందని తెలిపారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకొని శ్రీ చక్ర సిమెంట్ ఫ్యాక్టరీ యాజమాన్యంతో చర్చించి పెండింగ్ జీతాలు చెల్లించడంతో పాటు తమ ఉపాధికి భరోసా కల్పించి న్యాయం చేయాలని కార్మికులు విజ్ఞప్తి చేశారు.

# ఆర్టీసీని తక్షణమే ప్రభుత్వంలో విలీనం చేయాలి ఎమ్మెల్సీతీన్మార్ మల్లన్న



జూన్ 26 (క్రైమ్ కౌంటర్ న్యూస్)::బహుజన వర్కర్స్ యూనియన్ చైర్మన్ సిహెచ్ సంపత్ కుమార్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఆమరణ నిరాహార దీక్ష రెండవ రోజు కొనసాగుతున్న సందర్భంగా వారికి సంఘీభావంగా ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న సంపత్ ముదిరాజ్, కుమార్, వీరిద్దరూ రెండు రోజులు ఆమరణ నిరాహార దీక్ష భాగంగా తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ ఆర్టీసీలు ని విలీనం ముందుగా చేయాలని ఆ తర్వాతనే ఎన్నికలు నిర్వహించాలని అన్నారు.సందర్శించడం జరిగింది జి కుమార్ బహుజన వర్కర్స్ యూనియన్ జాయింట్ సెక్రెటరీ ఆమరణ దీక్షలో కూర్చోవడం జరుగుతున్నది ఈ యొక్క నిరాహార దీక్ష కార్యక్రమానికి ముఖ్య కారణం ఆర్టీసీని ప్రభుత్వంలో విలనం చేసే అపాయింట్ డేట్ ని వెంటనే ప్రకటించి తర్వాత యూనియన్ ఎలక్షన్లు జరపాలని ప్రధాన డిమాండ్ ను పెట్టి జరుగుతున్న ఈ ఉద్యమానికి సంఘీభావం తెలపడానికి వివిధ డిపోల నుండి వివిధ యూనియన్ నాయకులు మరియు సంఘాల నాయకులు వచ్చి సంఘీభావం తెలుపుతున్న వారందరికీ ప్రత్యేకమైన ధన్యవాదాలు ఈ యొక్క కార్యక్రమంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు గౌరవనీయులు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పార్టీ సభ్యులు, ఆర్టీసీ నాయకులు మద్దతు తెలపడానికి ముందుకు వస్తున్న సందర్భంగా ఈ యొక్క ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్తూ బహుజన వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసేంతవరకు విశ్రమించకుండా ఆమరణ నిరాహార దీక్ష కొనసాగించుకుంటూ అంతిమ లక్ష్యం చేరేంతవరకు పోరాటం చేయడానికి యూనియన్ నాయకులందరూ మద్దతు ప్రకటిస్తూ సంఘీభావం తెలుపుతున్నారు ఈ యొక్క కార్యక్రమంలో బహుజన వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు సాజిద్ మహమ్మద్ జనరల్ సెక్రెటరీ సుద్దాల సురేష్ అడిషనల్ జనరల్ సెక్రెటరీ గౌడ రవి కిరణ్ ,వర్కింగ్ ప్రెసిడెంట్ ఏపూరి శ్రీనివాస్ , ట్రెజరర్ మందాడి దుర్గేష్ గౌడ్ ,ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ చైర్మన్ బట్టు రాజయ్య నాయక్ అధిక సంఖ్యలో సంఘీభావం తెలపడం జరిగినది





Published by katikala Vara Prasad. Owned by katikala Vara Prasad. Sub Editor. Gunturu Ramesh, Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006.published at D.no465 Le out no2“.Dodleru Road.Ysr Jagananna colony.Krosuru. Guntur AP. 522410. Editor. Katikala Vara Prasad.RNI APTEL/25/A2478. Ph:9849707349 . email:kvp6858@gmail.com.




PRGI: APTEL/25/A2843

# క్రైమ్ కౌంటర్

webisite:www.crimecounter.in ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం తెలుగు దిన పత్రిక

సంపుటి : 02 సంచిక : 202 ప్రకాశం, శనివారం 27- 06 - 2026 పేజిలు : 4 వెల. 2







## అభివృద్ధిలో పరుగులు పెడుతున్న గిద్దలూరు నియోజకవర్గం.

### డిజిటల్ వైద్య రంగంలో ఏపీ మరో ముందడుగు





**క్రైమ్ కౌంటర్ న్యూస్.... మార్కాపురం జిల్లా....** మన గిద్దలూరు శాసనసభ్యులు శ్రీ ముత్తుముల అశోక్ రెడ్డి అలుపెరుగని కృషితో నియోజకవర్గం ప్రగతి పథంలో దూసుకుపోతోంది. ఇందులో భాగంగానే, గ్రామీణ ప్రాంత ప్రజలకు అత్యాధునిక డిజిటల్ వైద్య సేవలను చేరువ చేసేందుకు కృష్ణంశెట్టిపల్లిలో ప్రతిష్టాత్మక 'సంజీవని' కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సంజీవని కేంద్రాన్ని ప్రారంభించి, ప్రజలకు అంకితం చేయడానికి మన గిద్దలూరు నియోజకవర్గానికి విచ్చేయుచున్న నవ్యాంధ్ర ప్రదేశ్ సృష్టికర్త, గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ,కి హృదయపూర్వక స్వాగతం.. సుస్వాగతం.....

## పది రోజుల నుంచి నీరు లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న పొదిలి మసీద్ తోట వాసులు





**క్రైమ్ కౌంటర్ న్యూస్....మార్కాపురం జిల్లా....** పొదిలి నగర పంచాయతీలోని మసీదు తోటకు ఆధారమైనటువంటి డీప్ బోర్ పోలీస్ పెట్రోల్ బంక్ ఎదురుగా వున్న చింత చెట్టు వద్ద ఉన్న డీప్ బోర్ నుంచి దాదాపు 100 కుటుంబాల వరకు బోర్ వాటర్ ను పట్టుకుంటూ జీవన సాగిస్తున్నారు... అయితే ఆ బోర్ రిపేర్ రావడంతో దాదాపు పది రోజుల నుంచి మున్సిపల్ సిబ్బంది మోటర్ ను తీసుకువెళ్లి ఇంతవరకు సరి చేయకపోవడం వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు మసీద్ తోట ప్రజలు..... ఇప్పటికైనా స్పందించి మున్సిపల్ సిబ్బంది ఎక్కడైతే మరమ్మత్తులు చేస్తామని ఆ మోటర్ ని తీసుకెళ్లారో దాన్ని రిపేర్ చేసి తిరిగి బిగించి ఆ వంద కుటుంబాలకు నీటి సౌకర్యాన్ని కల్పించవలసిందిగా ఆ ప్రాంత వాసులు కోరుతున్నారు..

## వెంకటాపూర్‌లో పిడుగు విషాదం..

## యువకుడు మృతి, మరొకరికి తీవ్ర గాయాలు

**క్రైం కౌంటర్ న్యూస్ జూన్ 26:** సదాశివపేట మండలం వెంకటాపూర్ గ్రామంలో శుక్రవారం మధ్యాహ్నం కురిసిన భారీ వర్షంలో పిడుగు పడడంతో విషాదం చోటుచేసుకుంది. గ్రామ సమీపంలోని చెరువు కట్ట వద్ద పశువులను మేపుతున్న 25 ఏళ్ల చింతకుంట అనిల్ అక్కడికక్కడే మృతి చెందగా, అతనితో పాటు ఉన్న సిద్ధార్థ తీవ్రంగా గాయపడ్డాడు. గాయపడిన సిద్ధార్థను వెంటనే సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

# రేపు ముఖ్యమంత్రి పర్యటనకు పటిష్టమైన బందోబస్త్ ఏర్పాట్లు చేసిన మార్కాపురం జిల్లా ఎస్పీ శ్రీ వి. హర్షవర్ధన్ రాజు, ఐపీఎస్.,

### బందోబస్తు సమర్థవంతంగా నిర్వర్తించేందుకు పోలీసు అధికారులు మరియు సిబ్బందికి బ్రీఫింగ్ నిర్వహించిన జిల్లా ఎస్పీ, బందోబస్తు నిర్వహించే సమయంలో విధులు పట్ల పోలీస్ సిబ్బంది అప్రమత్తతో ఉండాలి: జిల్లా ఎస్పీ

**క్రైమ్ కౌంటర్ న్యూస్....మార్కాపురం జిల్లా...** రేపు ఈ నెల 27 న గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు మార్కాపురం జిల్లాలోని గిద్దలూరు మండలం, క్రిష్టం శెట్టిపల్లి గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సంజీవిని డిజిటల్ నర్వ్ సెంటర్ ను ప్రారంభించునున్న నేపథ్యంలో శనివారం గిద్దలూరులో జిల్లా ఎస్పీ బందోబస్తు విధులలో పాల్గొనబోయే పోలీసు అధికారులతో బ్రీఫింగ్ సమావేశాన్ని నిర్వహించి బందోబస్తు విధులపై దిశానిర్దేశం చేశారు.
జిల్లా ఎస్పీ , మాట్లాడుతూ, ముఖ్యమంత్రి కార్యక్రమం ప్రారంభం నుండి ముగిసే వరకు బందోబస్తు విధులు నిర్వర్తించే అధికారులు మరియు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. వారికి కేటాయించిన స్థలాలకు నిర్దేశించిన సమయానికి విధులకు హాజరు కావాలని సూచించారు. హెలిప్యాడ్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, సభ వేదిక, వీఐపీ రూట్ బందోబస్తు, గ్యాలరీలు, మఖ్యంగా పార్కింగ్ ప్రదేశాలలో భద్రతాపరమైన అంశాలపై సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. అవసరమైన చోట్ల బారికేడ్లను ఏర్పాటు చేయాలని, ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని, ఎక్కడా అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా సిబ్బంది తమకు కేటాయించిన పాయింట్ల వద్ద అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. బయట నుండి వచ్చే వాహనాలు కేటాయించిన స్థలాలలోనే పార్కింగ్ చేయించే విధంగా చర్యలు తీసుకోవాలని, ప్రజలకు అసౌకర్యం కలగకుండా చూడాలన్నారు. సభ ప్రాంగణంలోకి ప్రవేశించే ప్రతి ఒక్కరిని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, అనుమానాస్పద వ్యక్తులు లేదా వస్తువులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. ఎవరైనా తమ విధులలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.
ముఖ్యమంత్రి , పర్యటనకు వచ్చే ప్రజలు తమకు కేటాయించిన ప్రదేశాల్లోనే వాహనాలను నిలపాలని, అలాగే వెళ్లేటప్పుడు కూడా క్రమపద్ధతిలో వెళ్లాలని సూచించారు. అదేవిధంగా పోలీసు శాఖ సూచించిన నిబంధనలు మరియు సూచనలను తప్పనిసరిగా పాటించాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.
ముఖ్యమంత్రి ,
మార్కాపురం జిల్లా పర్యటనకు పోలీస్ యంత్రాంగం పకడ్బందీగా భద్రత ఏర్పాట్లు చేపట్టిందని జిల్లా ఎస్పీ , తెలిపారు. ఈ బందోబస్తు నిమిత్తం 2 ఏఎస్పీలు, 7 మంది డిఎస్పీలు, 32 సీఐలు, 84 మంది ఎస్ఐలతో పాటు 829 మంది హెడ్ కానిస్టేబుళ్లు, కానిస్టేబుళ్లు, హోంగార్డులు, స్పెషల్ పార్టీ సిబ్బంది ఏఆర్ సిబ్బంది,ఇతర సిబ్బందిని కేటాయించామని జిల్లా ఎస్పీ తెలిపారు.
ముఖ్యమంత్రి గారు కాన్వాయ్ ట్రయిల్ రన్ నిర్వహించిన మార్కాపురం జిల్లా ఎస్పీజిల్లా ఎస్పీ , భద్రతా ఏర్పాట్లను పరిశీలించి హెలిప్యాడ్ నుండి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, సభా వేదిక, కార్యకర్తల మీటింగ్ జరిగే ప్రాంతం వరకు నిర్వహించిన సి.యం , కాన్వాయ్ ట్రయిల్ రన్‌ను పర్యవేక్షించి అధికారులకు మరియు సిబ్బందికి పలు సూచనలు తెలియ చేశారు.







ముఖ్యమంత్రి , కాన్వాయ్ వచ్చేటప్పుడు బందోబస్త్ సిబ్బంది అత్యంత అప్రమత్తంగా ఉండాలని, కాన్వాయ్ వెళ్లే మార్గంలో ఎలాంటి ఆటంకాలు కలగకుండా స్పెషల్ పార్టీ, పోలీసు బృందాలు, పోలీసు జాగీలాలు, బాంబ్ స్క్వాడ్ బృందాలతో పోలీసులు అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలని, కాన్వాయ్ ప్రారంభం నుంచి ముఖ్యమంత్రి , కార్యక్రమం పూర్తయ్యేంత వరకూ ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు ఆస్కారం లేకుండా బాధ్యతాయుతంగా బందోబస్త్ విధులు నిర్వహిస్తూ సీఎం పర్యటనను విజయవంతంగా పూర్తి చేయాలని ఎస్పీ , అధికారులను ఆదేశించారు.
జిల్లా ఎస్పీ , వెంట ఎస్ఎస్ జి అడిషనల్ ఎస్పీ సిహెచ్ మల్లికార్జున, అడిషనల్ ఎస్పీ సిహెచ్ జీవి ప్రసాద్, ఏపీఎస్పీ ఏడవ బెటాలియన్ కమాండెంట్ ఏ మురళి, డీఎస్పీలు, సిఐలు మరియు ఎస్ఐలు ఉన్నారు....

# ప్రపంచ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం (జూన్ 26) సందర్భంగా అవగాహన కార్యక్రమం





**క్రైమ్ కౌంటర్ న్యూస్.... మార్కాపురం జిల్లా....** ఈరోజు మార్కాపురం జిల్లా ప్రొహిబిషన్ & ఎక్సైజ్ సూపరింటెండెంట్ వారి ఆదేశాల మేరకు, కంభం ప్రొహిబిషన్ & ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని వాసవి పాలిటెక్నిక్ కళాశాలలో ప్రపంచ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం (జూన్ 26) పురస్కరించుకుని కంభం ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్, సబ్ ఇన్స్పెక్టర్ మరియు వారి సిబ్బందితో కలిసి విద్యార్థి, విద్యార్థినులకు విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది.
ఈ కార్యక్రమంలో మాదక ద్రవ్యాల వినియోగం వల్ల వ్యక్తిగతంగా, కుటుంబపరంగా మరియు సమాజపరంగా కలిగే తీవ్రమైన దుష్పరిణామాల గురించి సవివరంగా వివరించడం జరిగింది. ముఖ్యంగా విద్యార్థి దశలో మాదక ద్రవ్యాల బారిన పడటం వల్ల విద్యాభ్యాసం దెబ్బతినడం, శారీరక మరియు మానసిక ఆరోగ్యం క్షీణించడం, భవిష్యత్తు అవకాశాలు కోల్పోవడం, కుటుంబ ప్రతిష్ఠ దెబ్బతినడం వంటి అనేక ప్రతికూల ప్రభావాలపై అవగాహన కల్పించబడింది.
అదేవిధంగా, మాదక ద్రవ్యాల నిర్మూలనలో విద్యార్థుల పాత్ర అత్యంత కీలకమని, తాము మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండటమే కాకుండా తమ స్నేహితులు, కుటుంబ సభ్యులు మరియు సమాజంలోని ఇతరులకు కూడా అవగాహన కల్పించి డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి కృషి చేయాలని సూచించడం జరిగింది. అనుమానాస్పద మాదక ద్రవ్యాల కార్యకలాపాలు కనిపించినట్లయితే వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని తెలియజేయబడింది.
అలాగే, మాదక ద్రవ్యాల తయారీ, నిల్వ, రవాణా, విక్రయం, కొనుగోలు, వినియోగం వంటి నేరాలపై ప్రకారం అమలులో ఉన్న కఠినమైన శిక్షలు, చట్టపరమైన చర్యలు మరియు వాటి వల్ల కలిగే శాశ్వత పరిణామాల గురించి విద్యార్థులకు సమగ్రంగా వివరించడం జరిగింది. ఒకసారి డ్రగ్స్ వ్యసనానికి లోనైతే వ్యక్తి జీవితమే కాకుండా కుటుంబం మరియు సమాజం కూడా తీవ్రంగా నష్టపోతాయని తెలియజేశారు.
చివరగా, ప్రతి విద్యార్థి మాదక ద్రవ్యాలకు "నో" చెప్పాలని, ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని, ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని విద్య, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా తమ భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలని సూచిస్తూ, డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి అందరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని ప్రతిజ్ఞ చేయించడం జరిగింది.
కంభం ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ....

# కేంద్ర విద్యా శాఖ మంత్రి దేవేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి

## ప్రశ్నాపత్రాల లీకేజీని అరికట్టలేని అసమర్ధ మోడీ ప్రభుత్వం గద్దె దిగాలి

## షేక్ సైదా ఇూాజజ అధికార ప్రతినిధి ఐజజ అధ్యక్షులు ఉమ్మడి ప్రకాశం జిల్లా



**క్రైమ్ కౌంటర్ న్యూస్..... ప్రకాశం జిల్లా....** ఒంగోలు (జూన్ 26) మోడీ పుష్కర కాల పాలనలో 98 సార్లు వివిధ పరీక్షా పత్రాలు లీకేజీకి గురి అయ్యాయని దాదాపు నాలుగు కోట్ల మంది వివిధ ఉద్యోగాలకు, నీట్, సీబీఎస్ఈ, యూపీఎస్సీ, గ్రూప్ పరీక్షలు, ఐఏఎస్ లాంటి సివిల్ సర్వీస్ ఉద్యోగాలకు, వివిధ కాంపి టేటివ్ పరీక్షలకు దేశంలోని కోట్లాదిమంది యువకులు, విద్యార్థులు రేయిం బవుళ్లు శ్రమించి, ఏళ్ల తరబడి సమయాన్ని డబ్బును ఎక్కించి కష్టపడి చదివి పరీక్షలకు ప్రిపేర్ అయి పరీక్షలు రాస్తే! మోడీ అసమర్ధ పాలన మూలంగా, కేంద్ర విద్యా శాఖ మంత్రి దేవేంద్ర ప్రధాన్ అసమర్ధత, అవినీతి, బంధు ప్రీతి మూలంగా దేశంలోని కోట్లాదిమంది నిరుద్యోగ యువతీ యువకుల, విద్యార్థుల భవిష్యత్తు అగమ్యగోచరంగా తయారైందని ఇప్పటికే అనేకమంది యువతీ యువకులు, విద్యార్థినిలు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఉమ్మడి ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా నేడు ఒంగోలు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో మోడీ ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించారు.

దేశంలో నీట్ పరీక్షలు రాసిన దాదాపు 22 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తు అగమ్య గోచరంగా తయారైందని ఇప్పటివరకు దాదాపు 9 మంది విద్యార్థులు నిస్సహాయ స్థితిలో ఆత్మహత్యకు పాల్పడ్డారని, దాదాపు 17 లక్షల మంది సీబీఎస్ఈ పరీక్షలు రాసిన విద్యార్థుల జవాబు పత్రాలు తారుమారు కావడంతో విద్యార్థులు నైరాస్యంతో ఆత్మహత్యలు చేసుకుంటున్నారని మోడీ పుష్కర కాలంలో ,,ఓట్ చోరీ, సీట్ చోరీ, నోట్ చోరీ, ప్రభుత్వ చోరీ, ఇప్పుడు విద్యార్థుల పరీక్ష పేపర్ల చోరీ కూడా పాల్పడుతుందని సైదా తీవ్రంగా విమర్శించారు, రాహుల్ గాంధీ , సారథ్యంలో గుజరాత్ రాష్ట్రంలోని ప్రసిద్ధిగాంచిన కోట కళాశాల ప్రాంగణం నుంచి ప్రారంభించిన విద్యార్థులగర్జనలిదేశవ్యాప్తంగా ప్రారంభమైందని సైదా అన్నారు, రాష్ట్రంలోని డబల్ ఇంజన్ సర్కారు ప్రభుత్వంలో కూడా డీఎస్సీ ఉద్యోగాల నియామకంలో అవకతవకులు జరిగాయని సైదా అన్నారు.

ఒంగోలు నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దేవి రెడ్డి ఆదినారాయణ రెడ్డి మాట్లాడుతూ నిరుద్యోగ యువతి, యువకుల విద్యార్థుల భవిష్యత్తుతో మోడీ ప్రభుత్వం చలగాట ఆడటం సమంజసం కాదని ఆయన అన్నారు. రాష్ట్ర కేకేసి చైర్మన్ పైపు వెంకట కృష్ణారెడ్డి మాట్లాడుతూ మోడీ ,అవినీతి అక్రమాలు, అసమర్థత పాలన మూలంగా దేశం అధోగతి పాలు అయిందని రైతులు కార్మికులు కర్షకులు చివరికి విద్యార్థులు యువకులు కూడా రోడ్లెక్కి ఆందోళన చేస్తున్నారని ఆయన తీవ్రంగా విమర్శించారు.

జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ మనం ప్రసన్నరాజు మాట్లాడుతూ దేశంలోని 150 కోట్ల మంది ప్రజల జీవితాలతో చెలగాటమాడుతున్న మోడీ ప్రభుత్వానికి ఒక క్షణం కూడా అధికారంలో కొనసాగే అర్హత లేదని ఆయన ధ్వజమెత్తా రు.

ఈ పాత్రికేయులు సమావేశంలో రాష్ట్ర మైనార్టీ డిపార్ట్మెంట్ ఉపాధ్యక్షులు మహమ్మద్ రఫీ, రాష్ట్ర కేకేసి ప్రధాన కార్యదర్శి సుధీర్ వర్మ, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు గోరంట్ల కోటేశ్వరరావు, షేక్ రసూల్, కాకర్లపూడి వేణు రాజ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిలు ఇరిగినేని వెంకట నరసయ్య, పైకం మధు, జాకబ్ తదితరులు పాల్గొన్నారు....

# సీఎం పర్యటన సందర్భంగా ట్రాఫిక్ మళ్లింపు: ఎస్పీ హర్షవర్ధన్ రాజు



**క్రైమ్ కౌంటర్ న్యూస్....మార్కాపురం జిల్లా....**మార్కాపురం జిల్లా గిద్దలూరు లో సీఎం చంద్రబాబు ఈనెల 27న పర్యటిస్తున్న నేపథ్యంలో ట్రాఫిక్ మళ్లించడం జరిగిందని ఎస్పీ హర్షవర్ధన్ రాజు శుక్రవారం తెలిపారు. ఈనెల 27 శనివారం ఉదయం 6 నుండి సాయంత్రం 7:00 వరకు భారీ వాహనాలకు పట్టణంలోకి అనుమతి లేదని అలానే మార్కాపురం, గిద్దలూరు, నంద్యాల, మార్గాల మధ్య ప్రయాణించేవారు తాటిచెర్ల మోటు మీదుగా పోరుమామిళ్ల, ఆళ్లగడ్డ, మైదుకూరు వైపు ప్రయాణించి తమ గమ్యస్థానాలకు చేరుకోవాలని ఎస్పీ తెలిపారు.

# ఎల్ఓసీ పత్రం అందజేసిన ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి

**కావలి కంచర్ల మల్లికార్జునరావు క్రైశీ కౌంటర్ ప్రతినిధి,**రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డికు బాధిత కుటుంబం కృతజ్ఞతలను తెలిపారు.. ప్రజల కష్టసుఖాల్లో అండగా నిలుస్తూ మానవతా దృక్పథాన్ని చాటుతున్న కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి మరోసారి తన సేవాభావాన్ని నిరూపించారు. పట్టణంలోని 9వ వార్డుకు చెందిన శ్రీ రేఖ రమేష్ తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ ప్రస్తుతం చెన్నైలోని ఎంజీఎం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. వైద్యుల సూచన మేరకు అత్యవసర చికిత్స అవసరమని తెలియడంతో, చికిత్స ఖర్చులను భరించే ఆర్థిక స్థోమత లేక బాధిత కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డిని ఆశ్రయించారు. వారి పరిస్థితిని తెలుసుకున్న ఆయన వెంటనే స్పందించి, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు ఆశీస్సులతో ఎల్ఓసీ (లెటర్ ఆఫ్ క్రెడిట్) ద్వారా రూ. 1,52,810 ఆర్థిక సహాయాన్ని మంజూరు చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలోఆయన చేతుల మీదుగా ఎల్ఓసీ పత్రాన్ని బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. తమ క్లిష్ట సమయంలో వెంటనే స్పందించి ప్రభుత్వ సహాయం అందేలా కృషి చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ,ఆయనకు బాధిత కుటుంబ సభ్యులు హృదయపూర్వక కృతజ్ఞతలనుతెలిపారు. ప్రజలకు అవసరమైన సమయంలో ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను సకాలంలో చేరేలా నిరంతరం



కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు గుత్తికొండ కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మొహారం పండుగ



**నెల్లూరు కంచర్ల మల్లికార్జున రావు క్రైశీ కౌంటర్ ప్రతినిధి,**నగరంలోని మొహరం పండుగ స్వర్ణాల చెరువు ఒడ్డున ఉన్న బారా షాహీద్ దర్గా లో నిర్వహిస్తున్న రొట్టెల పండుగ కార్యక్రమం శుక్రవారం ఘనంగా జరిగింది. దర్గాలో రాష్ట్ర మున్సిపల్ పరిపాలన శాఖ మంత్రి పొంగూరి నారాయణ ,ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి ప్రత్యేక పూజలను నిర్వహించారు.

# బోరంచలో భక్తిశ్రద్ధలతో ఘనంగా ముగిసిన మొహర్రం వేడుకలు







**క్రైం కౌంటర్ న్యూస్ జూన్ 26:** సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలోని మానూర్ మండలం బోరంచ గ్రామంలో గత నాలుగు రోజులుగా కొనసాగిన మొహర్రం వేడుకలు శుక్రవారం ఘనంగా ముగిశాయి. దుందేకుళ మసీదు బీపాత్మ పీర్లు, సర్కార్ మసీదు పీర్ల ఊరేగింపులో గ్రామ పెద్దలు, గ్రామస్తులు, మహిళలు, యువత, చిన్నారులు భారీ సంఖ్యలో పాల్గొని ఆటపాటల మధ్య గ్రామ వీధుల్లో ఉత్సాహంగా తిరిగి అనంతరం గ్రామ మంజీర ఒడ్డుకు చేరుకున్నారు. ఈ సందర్భంగా మసీదు నిర్వాహకులు మొహర్రం వేడుకలను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పంచగామ బీరప్ప, ఉపసర్పంచ్ మొల్ల కరిమ్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# రొట్టెల పండుగకు భక్తులు



**నెల్లూరు కంచర్ల మల్లికార్జున రావు క్రైశీ కౌంటర్ ప్రతినిధి,**బారాషహీద్ దర్గాలో మతసామరస్యానికి ప్రతీకగా నిలిచే 'రొట్టెల పండుగ' శుక్రవారం 5 రోజుల పాటు వైభవంగా జరగనుంది. స్వర్ణాల చెరువులో రొట్టెలు మార్చుకోవడానికి పొరుగు రాష్ట్రాల నుంచి లక్షలాది మంది భక్తులు తరలివస్తున్నారు. 26న గంధ మహోత్సవం, 27న గంధం, 28న రొట్టెల పండుగ, 29న తహలీల్ ఫాతేహా జరగనుండగా, 30న ముగింపు ఉత్సవాలు నిర్వహించనున్నారు.

## బి ఏ ఎల్ ఓ లు సహకారం అందించాలి!
## తహసిల్దార్ కోటేశ్వర రావు



**లింగసముద్రం క్రైం కౌంటర్ ప్రతినిధి,**మండలం లోని వాకమల్ల వారిపాలెం పీఎస్ నంబర్ 64 , మొగిలిచేర్ల పీఎస్ నెంబర్ 68,69 సార్ కార్యక్రమం ఎలా జరుగుతుందని తహసిల్దార్ కోటేశ్వరావు శుక్రవారం తనిఖీ చేశారు. అందుబాటులో ఉండి పనిచేయాలని బి ఎల్ ఏ, బి ఎల్ ఓ లకు సహకారం అందించాలని మంచి ఓటర్ లిస్ట్ తయారు చేయుటకు పనిచేయాలని బిఎల్ శీశ్రీకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ రమణయ్య, బి ఎల్ ఓ లు మౌనిక, ప్రియాంక, అమానుల్లా ఖాన్, కంప్యూటర్ ఆపరేటర్ మాధన్, బిఎల్ఏ వెంగల్ రావు లు పాల్గొన్నారు.

## బోయల్ల నారాయణరెడ్డి (బి ఎన్ ఆర్)సేవలు అభినందనీయం
## మానసిక వ్యాధిగ్రస్తుడికి సహాయం చేసిన బోయల్ల నారాయణరెడ్డి




**పామూరు, జూన్ 26, క్రైం కౌంటర్** సి ఎస్ పురం మాజీ సింగిల్ విండో చైర్మన్, టిడిపి సీనియర్ నాయకులు బోయల్ల నారాయణరెడ్డి సేవలు అభినందనీయమని గ్రామ ప్రజలు, నాయకులు తెలిపారు. ఇప్పటివరకు విద్యా వ్యవస్థ, దేవాదాయ శాఖలకు , గణేష్ ఉత్సవాలకు తమ వంతు సహకారాన్ని అందించిన విషయం ప్రజలకు తెలిసిన విషయం. ముఖ్యంగా కరోనా సమయంలో ఎంతోమంది ప్రజలను ఆదుకున్న వ్యక్తి బోయల్ల నారాయణరెడ్డి (బి ఎన్ ఆర్), తన దగ్గరకు వచ్చిన ప్రతి ఒక్కరికి తన వంతు సాయం అందించడం అతని వ్యక్తిత్వానికి నిదర్శనం. ముఖ్యంగా చదువు, వైద్య విషయాలకు తన వంతు పూర్తి సహకారాలను అందిస్తూ ఉంటారు. సేవలో భాగంగా నేడు మార్కాపురం జిల్లా కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణంలో ఎర్రచేలు ప్రాంతానికి చెందిన గుంటూరు నారాయణ గత ఐదు సంవత్సరాల నుంచి మానసిక వ్యాధితో బాధపడుతూ పిచ్చివాడిగా తిరుగుతూ ఉండేవాడు. ఈ విషయం తెలుసుకున్న సి ఎస్ పురం మాజీ సింగిల్ విండ్ చైర్మన్ బోయల్ల నారాయణరెడ్డి గుంటూరు నారాయణ విషయంపై నెల్లూరు మానసిక వ్యాధి డాక్టర్ ని సంప్రదించి కొన్ని సూచనలు సమాచారం



అందజేశారు . అందులో భాగంగా ఓగూరు ఏడుకొండలు , మానవతా సేవ సంస్థ కోడూరు ప్రభాకర్ గుంటూరు నారాయణ కి కటింగ్. చేయించి బోయల్ల నారాయణరెడ్డి సహకారంతో కొత్త బట్టలు ఇప్పించడం జరిగినది. హాస్పిటల్ కి అయ్యే ఖర్చు మొత్తం కూడా బోయల్ల నారాయణరెడ్డి ఆయన సొంత నిధులను. ఏర్పాటు చేయడం జరిగింది . పామూరు పట్టణ గ్రామ ప్రజలు. ఇలాంటి మంచి కార్యక్రమాలకి చేస్తున్నందుకు బోయల నారాయణరెడ్డిని అభినందనలు తెలియజేశారు.

## ముద్రగడ పద్మనాభం ని పరామర్శించిన
## మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు






**పామూరు/సి ఎస్ పురం, జూన్ 26, క్రైం కౌంటర్** మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం అనారోగ్యం కారణంగా హైదరాబాద్ లోని సింధు హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు . మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం,ఆయన కుటుంబ సభ్యులను శనివారం శాసనమండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ,ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు, మాజీ మంత్రి దాడిశెట్టి రాజా,మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా నార్త్ అమెరికా రాష్ట్ర ప్రభుత్వ మాజీ ప్రతినిధి పండుగాయల రత్నాకర్, లతో కలిసి కనిగిరి మాజీ ఎమ్మెల్యే విశాఖపట్నం పార్లమెంట్ వైసీపీ పరిశీలకులు కదిరి బాబురావు పరామర్శించారు .ఆయన ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కదిరి బాబురావు మాట్లాడుతూ ముద్రగడ గారి ఆరోగ్యం నిలకడగా ఉన్నదని డయాలసిస్ కు ఆరోగ్యం సహకరిస్తున్నదని తెలిపారు.

## మున్సిపల్ చైర్మన్ నగేష్ కుమార్ షేట్కార్ చేతుల మీదుగా కాసం ఫ్యాసన్ మాల్ ప్రారంభం





**క్రైం కౌంటర్ న్యూస్ జూన్ 26:** నారాయణఖేడ్ నియోజకవర్గంలో నారాయణఖేడ్ మున్సిపల్ పరిధిలోని ఎన్ఎస్ఎం మాల్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన కాసం ఫ్యాసన్ షాపింగ్ మాల్‌ను మున్సిపల్ చైర్మన్ నాగేష్ కుమార్ షేట్కార్,శ్రీమతి మాలదేవి దంపతులు, పీసీసీ సభ్యుడు కే. శ్రీనివాస్, శ్రీమతి వర్ష దంపతులతో కలిసి ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ యాంకర్ అనసూయ ప్రత్యేక అతిథిగా హాజరయ్యారు. అనంతరం షాపింగ్ మాల్ యాజమాన్యం అతిథులను శాలువాలతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపింది. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, పలువురు ప్రముఖులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఫిలిప్పీన్స్‌లో భూకంపం

**క్రైం కౌంటర్ న్యూస్ జూన్ 26:** దక్షిణ ఫిలిప్పీన్స్ ద్వీపం మిండనావ్‌లో తాజాగా భూకంపం సంభవించింది. భూకంప తీవ్రత రిక్టర్ స్కేలుపై 6.8గా నమోదైంది. భూకంప కేంద్రం 29 కిలోమీటర్ల లోతున ఉందని యూఎస్ జియాలాజికల్ సర్వే తెలిపింది. ఆస్తి, ప్రాణ నష్టం ఏమైనా సంభవించిందా? లేదా? అనేది ఇంకా తెలియాల్సి ఉంది. అధికారులు సునామీ హెచ్చరికలను జారీ చేయలేదు. ఇటీవల ఫిలిప్పీన్స్ దక్షిణ తీరానికి సమీపంలో భారీ భూకంపం సంభవించిన విషయం తెలిసిందే. మిండనావ్ ద్వీపంలో పలు భవనాలు కూలిపోయాయి. 80 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు. భూకంపాల ముప్పు అధికంగా ఉండే పసిఫిక్ రింగ్ ఆఫ్ ఫైర్ ప్రాంతంలో ఫిలిప్పీన్స్ ఉండటంతో అక్కడ తరచూ భూమి కంపిస్తుంటుంది. ఒక్కోసారి భారీ భూకంపాలు కూడా దేశాన్ని కుదిపేస్తుంటాయి. ఇదిలా ఉంటే వెనెజువెలాలో ఇటీవల భూకంపం బారిన పడి మరణించిన వారి సంఖ్య 589కు పెరిగింది. మరో 2,980 గాయపడ్డారని వెనెజువెలా ఆపద్ధర్మ రాష్ట్రపతి డెల్సీ రాడ్రీగెజ్ తెలిపారు. ఈ కష్ట సమయంలో మానవతా సాయాన్ని పంపిస్తున్న వివిధ దేశాలకు ధన్యవాదాలు తెలిపారు. శిథిలాల కింద చిక్కుకున్న వారిని గుర్తించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని చెప్పారు. అంతర్జాతీయ సంస్థలు కూడా సహాయక చర్యల్లో పాలుపంచుకుంటున్నాయని అన్నారు.

## ఉద్యోగాల భర్తీపై డీవైఎఫ్ఐ నిరసన.
## సీఎం పర్యటనలో స్పష్టమైన హామీ ఇవ్వాలి.

**క్రైం కౌంటర్ న్యూస్ జూన్ 26:** రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో శుక్రవారం నల్గొండ పట్టణంలోని సుభాష్ చంద్రబోస్ విగ్రహం వద్ద ప్లకార్డులతో నిరసన నిర్వహించారు. ఈ సందర్భంగా డీవైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లం మహేష్ మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి ఏడాది రెండు లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. ఆ హామీలను నమ్మి నిరుద్యోగ యువత కాంగ్రెస్‌కు మద్దతు ఇచ్చిందని, అయితే అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లు గడిచినా ఉద్యోగాల భర్తీలో ఆశించిన పురోగతి కనిపించలేదని విమర్శించారు. యూత్ డిక్లరేషన్‌లో ప్రకటించిన జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేసి, రాష్ట్రంలోని అన్ని శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 19 వేల పోలీసు ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయడంతో పాటు, ఎన్నికల హామీ మేరకు నిరుద్యోగ భృతిని అమలు చేయాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నల్గొండ పర్యటన సందర్భంగా నిరుద్యోగ యువతకు స్పష్టమైన హామీ ఇవ్వాలని, ఉద్యోగ నియామకాలపై కాలపరిమితితో కూడిన కార్యాచరణను ప్రకటించాలని మల్లం మహేష్ విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం




వెంటనే స్పందించి నియామక ప్రక్రియ ప్రారంభించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి కట్టా లింగస్వామితో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కూనురి గోపాల్ గౌడ్‌కు చిరుమర్తి లింగయ్య నివాళి.



**క్రైం కౌంటర్ న్యూస్ జూన్ 26:** రామన్నపేట మండలం సిరిపురం గ్రామానికి చెందిన కూనురి గోపాల్ గౌడ్ అనారోగ్యంతో మృతిచెందారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య శుక్రవారం సిరిపురం గ్రామానికి వెళ్లి గోపాల్ గౌడ్ భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఆయన, ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ మనోధైర్యం కోల్పోవద్దని ఓదార్చారు.

ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం, సర్పంచులు అంబటి ఉపేంద్రమ్మ, రవీందర్ రెడ్డి, గర్దాస్ విక్రమ్, పులిపలుపుల సునీత, మాజీ ఎంపీటీసీ పున్న వెంకటేశం, జిల్లా నాయకులు బద్దుల రమేష్, అంబటి రమేష్, ఎస్కే చాంద్, గ్రామ శాఖ అధ్యక్షుడు బండ శ్రీనివాస్ రెడ్డి, నాయకులు కాటేపల్లి యాదయ్య,కూనురి ముత్తయ్య, నల్ల స్వామి, చొప్పరి నరసింహ, నల్ల సైదులు, గాదె శంకర్, కూనురి రమేష్, కడారి మల్లేశం, మేడి కృష్ణ, అప్పం శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.


# సినిమా



## తెలుగులో తోపు కమెడియన్.. ఎవరంటే..

తమిళ చిత్ర పరిశ్రమలో విజయవంతమైన దర్శకుడిగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న డైరెక్టర్ భారతీరాజా కన్నుమూశారు. ప్రస్తుతం ఆయన వయసు 84 సంవత్సరాలు. గత కొంత కాలంగా వృద్ధాప్య సమస్యలతో బాధపడుతున్న ఆయన బుధవారం ఉదయం తుది శ్వాస విడిచారు. ఆయన మరణపై సినీ, రాజకీయ ప్రముఖులు సంతాపం వ్యక్తం చేశారు. అయితే మీకు తెలుసా.. ? డైరెక్టర్ భారతీరాజా హీరోగా పరిచయం చేసిన ఒక నటుడు ఆ తర్వాత తెలుగులో ఫేమస్ కమెడియన్ గా రాణించారు. సహాయ నటుడిగా, ప్రతినాయకుడిగా, హాస్య నటుడిగా.. ఇలా వైవిధ్యమైన పాత్రలతో మెప్పించారు. ఆయన మరెవరో కాదు.. కమెడియన్ సుధాకర్. ఒకప్పుడు తెలుగులో తోపు నటుడు. చాలా కాలంగా అనారోగ్య సమస్యలతో ఇండస్ట్రీకి దూరంగా ఉంటున్నారు. సుధాకర్ భారతిరాజా దర్శకత్వం వహించిన 'కిజిష్కాకే పోగుం రైల్' తూర్పు వెళ్లే రైలు సినిమాతో తమిళ చిత్ర పరిశ్రమకు హీరోగా పరిచయమయ్యారు. 1970వ దశకం చివర్లో విడుదలైన 'కెజాకే పోగుమ్ రైల్' సినిమా సుధాకర్ సినీ కెరీర్‌లో పెద్ద మలుపు. పల్లెటూరి నేపథ్యానికి తగ్గట్టు అతని నటన సినిమాకి ఎమోషనల్ పవర్‌ని పెంచింది. ఈ చిత్రం ఒక సంవత్సరానికి పైగా థియేటర్లలో ప్రదర్శించారు. అలాగే అనేక భాషలలో ఈ చిత్రాన్ని రీమేక్ చేశారు. ఈ సినిమా ఘనవిజయం సాధించడంతో సుధాకర్ తమిళ సినిమా యువ కథానాయకులలో ఒకరిగా ఎదిగారు. 'మణిధారిల్ ఇత్తని నిరంగల', 'ఇనికుం ఇలమై', 'మంతోప్పు కిలియే', 'పొన్ను ఊరుకు పుదుసు', 'నిరం మరత పూక్కల్', 'సువర్ ఇల్లా చిత్రంగ్', 'ఎంగా ఊరు రాసతి', 'ఒరుతి మతం' వంటి విజయవంతమైన చిత్రాలలో ఆయన హీరోగా నటించి మెప్పించారు.

1990ల ప్రారంభంలో సినిమా ట్రెండ్ మారడంతో, హీరో అవకాశాలు తగ్గిపోవడం మొదలయ్యాయి. దాంతో సుధాకర్ సహాయ పాత్రలు, హాస్య పాత్రలపై దృష్టి సారించారు. భారతీరాజా మృతిపై సుధాకర్ స్పందిస్తూ ఎమోషనల్ అయ్యారు. "నా మొదటి సినిమా 'కెళఖే పోగుం రైల్' ద్వారా భారతిరాజా సార్ నాకు జీవితాన్ని ఇచ్చారు. ఆయన మరణం నాకు చాలా బాధ కలిగిస్తోంది. నేను 'నిరం మారత పూక్కల్', 'కెళఖే పోగుం రైల్', 'కల్లకుల్ ఈరం' వంటి తమిళ చిత్రాలలో సుమారు 15 నుంచి 20 చిత్రాలలో నటించాను. నాకు జీవితాన్ని ఇచ్చిన భారతిరాజా మరణం నాకు చాలా బాధ కలిగిస్తోంది. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటున్నాను," అని అంటూ భావోద్వేగానికి గురయ్యారు. చాలా కాలంగా సుధాకర్ సినిమాలకు దూరంగా ఉంటున్న సంగతి తెలిసిందే.



## వైట్ షుగర్ వర్సెస్ బ్రౌన్ షుగర్.. ఆరోగ్యానికి ఏది మంచిదో తెలుసా?



తయారీ విధానం... తెల్ల చక్కెర బ్రౌన్ షుగర్ రెండూ చెరకు రసం నుండే తయారవుతాయి. తెల్ల చక్కెరను తయారు చేసే ప్రక్రియలో దానిలోని 'మొలాసిస్' అనే జిగట ద్రవాన్ని పూర్తిగా తొలగించి శుద్ధి చేస్తారు. అయితే, బ్రౌన్ షుగర్‌లో ఈ మొలాసిస్‌ను అలాగే ఉంచుతారు లేదా తెల్ల చక్కెరలో మొలాసిస్‌ను కలిపి తయారు చేస్తారు. ఈ మొలాసిస్ కారణంగానే బ్రౌన్ షుగర్‌కు ఆ గోధుమ రంగు బెల్లం వంటి ప్రత్యేకమైన రుచి వస్తుంది.

పోషక విలువలు... పోషక పరంగా చూస్తే, ఈ రెండింటి మధ్య మీరు ఊహించినంత పెద్ద తేడా ఏమీ లేదు. బ్రౌన్ షుగర్‌లో మొలాసిస్ ఉండటం వల్ల అందులో స్వల్ప మొత్తంలో కాల్షియం, పొటాషియం ఐరన్ వంటి ఖనిజాలు ఉంటాయి. అయితే, ఇవి ఎంత తక్కువ మొత్తంలో ఉంటాయంటే, వీటి వల్ల శరీరానికి ప్రత్యేకమైన ఆరోగ్య ప్రయోజనాలేవీ కలగవు. కేలరీల విషయానికి వస్తే.. ఒక టేబుల్ స్పూన్ తెల్ల చక్కెరలో 16 కేలరీలు ఉంటే, బ్రౌన్ షుగర్‌లో 15 కేలరీలు ఉంటాయి. అంటే బరువు తగ్గాలనుకునే వారికి ఈ రెండింటి మధ్య పెద్దగా తేడా ఉండదు.

ఆరోగ్య ప్రభావం... బ్రౌన్ షుగర్ మధుమేహ బాధితులకు సురక్షితం అనేది ఒక పెద్ద అపోహ మాత్రమే. వాస్తవానికి, తెల్ల చక్కెర బ్రౌన్ షుగర్ రెండూ రక్తంలోని చక్కెర స్థాయిలను ఒకే విధంగా పెంచుతాయి. మధుమేహం ఉన్నవారు లేదా స్థూలకాయంతో బాధపడేవారు చక్కెర ఏదైనప్పటికీ దానిని మితంగా తీసుకోవడం లేదా పూర్తిగా దూరంగా ఉండటమే శ్రేయస్కరం. బేకింగ్‌లో విభిన్నమైన రుచి కోసం బ్రౌన్ షుగర్‌ను ఎంచుకోవచ్చు కానీ, కేవలం ఆరోగ్య దృక్కోణం నుండి అది తెల్ల చక్కెర కంటే గొప్పదేమీ కాదు. రంగు మారినంత మాత్రాన చక్కెరలోని తీపి లేదా దాని వల్ల కలిగే అనారోగ్య ముప్పు మారదు. ఆరోగ్యకరమైన జీవితానికి రంగుతో సంబంధం లేకుండా చక్కెర వినియోగాన్ని తగ్గించడమే ఏకైక మార్గం.

గమనిక: ఈ సమాచారం పోషకాహార నిపుణుల విశ్లేషణలు ఆరోగ్య నివేదికల ఆధారంగా రూపొందించబడింది. ఇది కేవలం అవగాహన కోసం మాత్రమే. మధుమేహం లేదా ఇతర ఆరోగ్య సమస్యలు ఉన్నవారు తమ డైట్ విషయంలో డాక్టర్ లేదా డైటీషియన్ సలహాలను పాటించడం అత్యవసరం.

## తెల్ల జామ, ఎర్ర జామ.. హెల్త్‌కి ఏది బెస్ట్?

మధుమేహంతో బాధపడేవారు ఎర్ర జామ తినాలా? లేదా రోగ నిరోధక శక్తి కోసం తెల్ల జామ తీసుకోవాలా? ఇటువంటి సందేహాలు చాలామందికి ఉంటాయి. ఆరోగ్య నిపుణులు డాక్టర్ ఆదర్శ గౌడ వెల్లడించిన వివరాల ప్రకారం, ఈ రెండు రకాల జామకాయలు మన శరీర అవసరాలకు అనుగుణంగా వేర్వేరు ప్రయోజనాలను అందిస్తాయి. ఎర్ర జామలోని లైకోపీన్ గుండెకు ఎలా మేలు చేస్తుంది? తెల్ల జామ మహిళల ఆరోగ్యానికి ఎలా ఉపయోగపడుతుంది? ఈ రెండు రకాల జామకాయల మధ్య ఉన్న పోలికలు, భేదాలేంటో తెలుసుకుందాం..తెల్ల జామ: రోగ నిరోధక శక్తికి రారాజు

జామకాయ ఏ రంగులో ఉన్నా దానిలోని పోషకాలు శరీరానికి మేలు చేస్తాయి. అయితే, మీరు తీసుకునే జామకాయ రకం మీ ఆరోగ్య లక్ష్యాలపై ఆధారపడి ఉంటుంది. తెల్ల జామకాయలు ఎంతో రుచిగా, తీయగా ఉంటాయి. వీటిలో స్టార్చ్, గింజలు మరియు చక్కెర శాతం ఎక్కువే. ఇందులో ఉండే విటమిన్ సీ రోగ నిరోధక శక్తిని పెంపొందించడంలో అత్యుత్తమంగా పనిచేస్తుంది.

పీరియడ్స్ సమయంలో వచ్చే నొప్పి నుంచి ఉపశమనం కలిగించడంలో తెల్ల జామ సహాయపడుతుంది. ఇది చర్మ కణాలకు హైడ్రేషన్‌ని అందించి, చర్మం తాజాగా ఉండేలా చేస్తుంది. ఇందులోని యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు క్యాన్సర్ ముప్పును తగ్గించడంలో తోడ్పడతాయి.ఎర్ర జామ: షుగర్ పేషెంట్లకు వరం





ఎర్ర జామకాయలో నీటి శాతం ఎక్కువగా ఉంటుంది, చక్కెర మరియు స్టార్చ్ తక్కువగా ఉంటాయి. ఇందులోని ఎరుపు రంగుకు కారణం 'లైకోపీన్' అనే శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్. ఇందులో చక్కెర కంటెంట్ తక్కువగా ఉండటం వల్ల షుగర్ ఉన్నవారికి ఎర్ర జామ చాలా మంచిది. ఎర్ర జామలోని లైకోపీన్ గుండెకు రక్షణగా నిలుస్తుంది. ఇది చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరచడమే కాకుండా, విటమిన్ ఏ మరియు ఒమేగా-3, 6 ఫ్యాటీ ఆమ్లాలను కలిగి ఉంటుంది. ఫైబర్ పుష్కలంగా ఉండటం వల్ల జీర్ణక్రియ మెరుగుపడి, బరువు తగ్గాలనుకునే వారికి ఇది చక్కని ఎంపిక.

తీసుకోవాల్సిన జాగ్రత్తలు

జామకాయలు ఆరోగ్యానికి మంచివే అయినప్పటికీ, కొన్ని సందర్భాల్లో జాగ్రత్త అవసరం. ఒకవేళ మీరు రక్తంలో చక్కెరను తగ్గించే మందులు వాడుతుంటే, జామ తినే ముందు వైద్యుడిని సంప్రదించడం మంచిది. అలాగే, ఏదైనా శస్త్రచికిత్స జరిగిన తర్వాత వెంటనే జామ పండ్లు తినకూడదు, ఎందుకంటే ఇది రక్తస్రావం అయ్యే ప్రమాదాన్ని పెంచుతుంది మరియు గాయం మానడం ఆలస్యం కావచ్చు. ఆరోగ్య అవసరాలకు అనుగుణంగా తెల్ల జామ లేదా ఎర్ర జామను ఎంచుకోండి. తెల్ల జామ రోగ నిరోధక శక్తికి బెస్ట్ అయితే, ఎర్ర జామ డయాబెటిస్, గుండె ఆరోగ్యానికి మేలు చేస్తుంది. సహజ సిద్ధమైన ఈ జామ పండ్లతో మీ ఆరోగ్యాన్ని సంరక్షించుకోండి!

## మందార టీతో ఎన్నో లాభాలు

ఇంటర్నెట్ డెస్క్: వేసవిలో అధిక వేడి, చెమటలు, అలసట కారణంగా చాలా మంది ఒత్తిడి, చిరాకు, తలనొప్పి, జీర్ణ సమస్యలతో ఇబ్బంది పడుతుంటారు. అలాంటి సమయంలో సహజసిద్ధమైన చల్లదనాన్ని ఇచ్చే పానీయాలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. ఈ క్రమంలో మందార టీ ఆరోగ్యానికి మేలు చేసే మంచి ఎంపికగా మారింది. ఆయుర్వేదంలో కూడా మందారాన్ని ఔషధ గుణాలున్న మొక్కగా భావిస్తారు. ఎర్ర మందార పువ్వులతో చేసే ఈ టీ శరీరాన్ని తేలికగా ఉంచి, వేసవి వేడి వల్ల కలిగే అసౌకర్యాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది.ఒత్తిడి, అలసట తగ్గింపు

వేసవిలో శరీరం త్వరగా అలసిపోవడం సాధారణం. మానసిక ఒత్తిడి కూడా పెరుగుతుంది. మందార టీ తాగితే మనసుకు ప్రశాంతత లభించి, శరీరానికి రిలాక్స్ కలుగుతుందని చెబుతున్నారు. దీని తేలికపాటి సువాసన, రుచి మూడ్‌ను ఫ్రెష్‌గా ఉంచడంలో సహాయపడతాయి.

రక్తపోటు, గుండె ఆరోగ్యానికి మేలు

అధిక రక్తపోటుతో బాధపడేవారికి మందార టీ ఉపయోగకరమని నిపుణులు చెబుతున్నారు. ఇది రక్తనాళాలను సడలించి రక్తప్రసరణను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. అలాగే ఇందులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి గుండె ఆరోగ్యాన్ని కాపాడటంలో సహాయపడతాయి.

బరువు తగ్గించడంలో ఉపయోగం

బరువు తగ్గాలని ప్రయత్నిస్తున్నవారికి కూడా మందార టీ మంచి ఎంపికగా భావిస్తున్నారు. ఇది శరీర జీవక్రియను మెరుగుపరచి, అదనపు నీరు, ఉప్పును బయటకు పంపడంలో సహాయపడుతుంది. కేలరీలు తక్కువగా ఉండటంతో డైట్ ఫాలో అయ్యేవారు కూడా దీన్ని తీసుకోవచ్చు.

మధుమేహం, రోగనిరోధక శక్తికి మద్దతు

కొన్ని అధ్యయనాల ప్రకారం మందార టీ ఇన్సులిన్ స్పందనను మెరుగుపరచడంలో సహాయపడవచ్చని చెబుతున్నారు. అలాగే రోగనిరోధక శక్తిని పెంచి, కాలేయ ఆరోగ్యానికి కూడా మేలు చేస్తుందని నమ్మకం ఉంది.



మందార టీ తయారీ విధానం

ఎండిన మందార పువ్వులను వేడి నీటిలో 5 నుంచి 7 నిమిషాల పాటు నానబెట్టాలి లేదా మరిగించాలి. తర్వాత వడకట్టి తాగాలి. రుచికోసం తేనె లేదా కొద్దిగా నిమ్మరసం కలుపుకోవచ్చు. అయితే ఏదైనా మూలికా పానీయాన్ని తరచుగా తీసుకునే ముందు ఆరోగ్య నిపుణుల సలహా తీసుకోవడం మంచిది. ముఖ్యంగా గర్భిణీలు, తక్కువ రక్తపోటు ఉన్నవారు జాగ్రత్తగా ఉండాలి.

Published by katikala Vara Prasad. Owned by katikala Vara Prasad. Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006.published at HNo:1-94 nekunampuram,pokur,Prakasam,andhrapradesh 523113Editor. Katikala Vara Prasad.RNI APTEL/25/A2843. Ph:9849707349 . email:kvp6858@gmail.com.



PRGI : APTEL/25/A2844

# క్రైం కౌంటర్

webisite:www.crimecounter.in ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం తెలుగు దిన పత్రిక

సంపుటి : 02 సంచిక : 206 క్రిష్ణా శనివారం 27- 06 - 2026 పేజీలు : 4 వెల. 2

రిపోర్టర్లు కావలెను

క్రైం కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో

- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు

కావలెను.

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

98497 07349

# పడకేసిన పారిశుధ్యం



**క్రైం కౌంటర్ న్యూస్ జూన్ 26:** చెత్తను లారీలు, టిప్పర్లు, టాటా ఏస్ వంటి మినీగూడ్స్ వ్యాన్‌లలో తరలిస్తుంటారు. బస్సుల్లో, ఆటోల్లో, ద్విచక్ర వాహనాలపై ఎవరూ తరలించరు. కానీ చెత్తను వాటిల్లో తరలించినట్టు కాంట్రాక్టర్ బిల్లు పెడితే...ఘనత వహించిన జీవీఎంసీ మెకానికల్ విభాగం అధికారులు గుడ్డిగా ఆమోదించేశారు. మెకానికల్ విభాగంలో అక్రమాలు ఏ స్థాయిలో జరుగుతున్నాయనే దానికి ఈ ఉదంతమే నిదర్శనంగా ఇంజనీరింగ్ విభాగంలోని సిబ్బందే పేర్కొంటున్నారు.జీవీఎంసీ పరిధిలో చెత్త సేకరణ, తరలింపు, జోన్‌ల పరిధిలో చెత్త బదిలీ కేంద్రాల (జీటీఎస్) నిర్వహణ, అక్కడి నుంచి చెత్త కాపులుప్పాడలోని డంపింగ్ యార్డుకు తరలింపు, గెడ్డల్లో పూడికతీత, రోడ్లు శుభ్రంచేయడం, బీచ్‌లో చెత్తను ఏరివేయడం వంటి పనుల కోసం ఉపయోగించే వాహనాలు, యంత్రాల నిర్వహణ, ఇంధనం సరఫరా వంటివి మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో జరుగుతుంటాయి. దీనికోసం మెకానికల్ విభాగానికి ఒక సూపరింటెండెంట్ ఇంజనీర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, జోన్‌ల వారీగా డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు వారి కింద మరికొందరు అధికారులు, ఉద్యోగులు పనిచేస్తుంటారు. అయితే 2023 డిసెంబరులో పారిశుధ్య కార్మికులతోపాటు, క్లాప్ వాహనాల డ్రైవర్లు, సిబ్బంది నెలరోజులపాటు సమ్మెకు దిగారు. ఆ సమయంలో పారిశుధ్య నిర్వహణకు ప్రైవేటు వాహనాలను వినియోగించాలనుకున్నారు. జోన్‌కు 50 వాహనాలు (ఒక్కొక్కదానికి రూ.1.75 లక్షలు) చొప్పున కేటాయించేందుకు అప్పటి మేయర్ గొలగాని హరివెంకటకుమారి ముందస్తు ఆమోదంతో షార్ట్ టెండర్లు పిలిచారు. ఆ సమయంలో పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్లలో కొందరు చెత్తను తరలించేందుకు అధికారులు అడిగిన దానికంటే తక్కువ వాహనాలను వినియోగించారు. అయితే నిబంధనల ప్రకారం జోన్‌కు 50 వాహనాలను పెట్టి చెత్తను తరలించినట్టు చూపించకపోతే బిల్లు వచ్చే అవకాశం ఉండదని కాంట్రాక్టర్లు గుర్తించారు. దీంతో తాము చెత్త తరలించేందుకు ఉపయోగించిన వాహనాలవిగా పేర్కొంటూ కొన్ని నంబర్లను అధికారులకు ఇవ్వగా, వారు కనీస పరిశీలన చేయకుండా ఎంబుక్‌లో నమోదుచేశారు. అందులో బస్సులు, ఆటోలు, ద్విచక్ర వాహనాల నంబర్లు ఉన్నాయి. ప్రైవేటు వాహనాలతో చెత్త తరలింపునకు సంబంధించిన టెండర్ల ర్యాటిఫికేషన్ కోరుతూ అప్పటి మెకానికల్ విభాగం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ 2024 మార్చిలో జరిగిన స్టాండింగ్ కమిటీ సమావేశంలో ప్రతిపాదన పెట్టారు. అయితే ఫైల్ తయారుచేయడంలో కొన్ని లోపాలు ఉండడంతో అప్పటి స్టాండింగ్ కమిటీ సభ్యులు సవరణ చేసి తిరిగి పంపించాలంటూ తిరస్కరించారు. తర్వాత సాధారణ ఎన్నికల షెడ్యూల్ విడుదల కావడంతో కొత్త ప్రభుత్వం ఏర్పాటయ్యేంత వరకు స్టాండింగ్ కమిటీ సమావేశం జరగలేదు. రాష్ట్రంలో ప్రభుత్వం మారడంతో కొత్తగా స్టాండింగ్ కమిటీ ఎన్నిక జరగ్గా, అంతా కూటమి సభ్యులే ఎన్నికయ్యారు. అదేసమయంలో మెకానికల్ విభాగం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌కు బదిలీ జరగడంతో కొత్త అధికారి వచ్చారు. గతంలో స్టాండింగ్ కమిటీ వాయిదా వేసిన అంశంలో సాంకేతికంగా పరిష్కరించలేని లోపాలు ఉన్నాయని, అది పెడితే తాను ఇబ్బంది పడాల్సి ఉంటుందని సదరు అధికారి ఆ ఫైల్‌ను పక్కనపడేశారు. అయితే మూడు నెలల క్రితం బాధ్యతలు చేపట్టిన మెకానికల్ విభాగం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మళ్లీ పాత ఫైల్‌ను బయటకు తీశారు. కాంట్రాక్టర్లు 50 వాహనాలు పెట్టకుండానే పెట్టినట్టు చూపించారని తెలిసినప్పటికీ సదరు అధికారి ఎందుచేతనో ఆ ఫైల్‌ను మార్చి నెలలో జరిగిన చివరి స్టాండింగ్ కమిటీ సమావేశంలో పెట్టి ర్యాటిఫికేషన్ చేయించినట్టు తెలిసింది. ఆయా కాంట్రాక్టర్లకు బిల్లు చెల్లించాలని సిఫారసు చేస్తూ ఉన్నతాధికారుల ద్వారా అకౌంట్స్ విభాగానికి రెండు నెలల కిందట పంపించారు. అయితే ఒక కాంట్రాక్టర్ తాను చెత్త తరలింపునకు వినియోగించినట్టు పేర్కొన్న వాహనాల్లో బస్సులు, ఆటోలు, ద్విచక్ర వాహనాల నంబర్లు ఉన్నట్టు తెలిసింది. ఇటీవల ఈ విషయం బయటపడింది. దీనిపై 'ఆంధ్రజ్యోతి'కి సమాచారం అందడంతో మెకానికల్, అకౌంట్స్ విభాగాల్లో ఆరా తీయగా, సంబంధిత కాంట్రాక్టర్ ఒకరు అధికారులు, సిబ్బందికి ఫోన్ చేసి సమాచారం బయటకు ఇస్తే తన తడాఖా చూపిస్తానని బెదిరిస్తున్నట్టు తెలిసింది. దీనిపై కమిషనర్ కేతన్‌గార్గ్ దృష్టిసారిస్తే మెకానికల్ విభాగంలో జరుగుతున్న అవినీతి బయటపడుతుందని ఇంజనీరింగ్ విభాగం అధికారులు పేర్కొంటున్నారు.


# ఓటరు జాబితా ప్రత్యేక సవరణ సర్ ప్రక్రియ పట్ల అవగాహన సదస్సులు

**క్రైం కౌంటర్ న్యూస్ జూన్ 26:** రాష్ట్రంలో ఓటర్ జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్-సర్) ప్రక్రియ పట్ల అవగాహన సదస్సుల నిర్వహణ, దీనికి సంబంధించి పార్టీ ఆదేశాల అమల్లో నిర్లక్ష్యంగా ఉన్న కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లకు సీఎం రేవంత్ రెడ్డి గట్టి క్లాస్ తీసుకున్నారు. పది రోజులు సమయమిచ్చి చూస్తానని, అయినా మార్పు రాకపోతే ఆయా నియోజకవర్గాలకు కొత్త ఇన్‌చార్జ్‌లను నియమిస్తామన్నారు. నిర్లక్ష్యంగా ఉన్నందుకు వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో టికెట్ కూడా ఇచ్చే ప్రసక్తి లేదని తేల్చి చెప్పారు. పని చేయకుండా పార్టీకి నష్టం కలిగిస్తామంటే చూస్తూ ఊరుకోబోమని.. ఏ స్థాయిలో ఉన్నవారైనా పార్టీ ఆదేశాలను పాటించాల్సిందేనని స్పష్టం చేశారు. గురువారం నుంచి సర్ ప్రక్రియ ప్రారంభం కానున్న నేపథ్యంలో బుధవారం ఉదయం మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, లోక్‌సభ, అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లతో సీఎం జూమ్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, ఏఐసీసీ కార్యదర్శి సచిన్ సావంత్‌లు ఇందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. కాంగ్రెస్‌కు సర్ ప్రక్రియ చాలా సీరియస్ అంశమని, దీని పట్ల మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు మరింత అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేశారు. అయితే కొందరు ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు, పార్టీ నాయకులు ఈ విషయంలో నిర్లక్ష్యంగా ఉన్నారన్నారు. ముఖ్యంగా సర్‌పై అవగాహన సదస్సుల నిర్వహణ విషయంలో ప్రతిపక్ష పార్టీలైన బీజేపీ, బీఆర్ఎస్‌ల కంటే కూడా వెనుకబడ్డామని చెప్పారు.ఓట్లు తీసేసే బీజేపీ.. అవగాహన సదస్సుల విషయంలో ఉరుకులు పెడుతుంటే, అధికారంలో ఉన్న కాంగ్రెస్ వెనుకపడటమేంటని పార్టీ నేతలను నిలదీశారు. ఈ సందర్భంగా ప్రతిపక్షాలు ఎక్కడెక్కడ అవగాహన సదస్సులు చురుకుగా నిర్వహిస్తున్నాయో.. కాంగ్రెస్ నాయకులు ఏయే నియోజకవర్గాల్లో వెనుకపడ్డారో.. చదవి వినిపించారు. పార్టీ ఉనికే లేని భద్రాచలం వంటి నియోజకవర్గంలో బీజేపీ అవగాహన సదస్సులు పెడుతుంటే.. కాంగ్రెస్ బలంగా ఉన్న సూర్యాపేట వంటి నియోజకవర్గాల్లో కూడా ఒక్క సదస్సు నిర్వహించకుంటే ఎలా అని నిలదీశారు. ఏ నియోజకవర్గంలో ఏ ఇన్‌చార్జ్ ఎన్ని అవగాహన సదస్సులు నిర్వహించారన్నది జిల్లాల వారీగా నివేదిక తన దగ్గర ఉందని చెప్పారు. కాంగ్రెస్ తరఫున మరిన్ని సదస్సులు జరగాల్సిన అవసరముందన్నారు. ఇన్‌చార్జ్ మంత్రులు మరింత బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ఈ విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించే వారిని క్షమించబోమని హెచ్చరించారు. సర్ గురించి పార్టీ సర్పంచులతో గ్రామాల్లో ప్రచారం చేయించి అవగాహన కల్పించాలని సూచించారు. కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్ తదితర జిల్లాల్లో అవగాహనా సదస్సులు సరిగా జరగట్లేదని, ఆయా జిల్లాల్లోని నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు తమ పనితీరును మెరుగుపర్చుకోవాలన్నారు.

ఓటు పోతే.. రేషన్ కార్డూ పోయే ప్రమాదం

సర్ విషయంలో సరిగా వ్యవహరిం చకుంటే పేద ప్రజలకు అన్యాయం జరుగుతుందని సీఎం రేవంత్ అన్నారు. ఈ ప్రక్రియను నిర్లక్ష్యం చేసి.. పేదల ఓట్లు పోతే వారి ఆధార్, రేషన్ కార్డులు.. వారికి వచ్చే సంక్షేమ కార్యక్రమాలూ ప్రమాదంలో పడతాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఎట్టి పరిస్థితుల్లో పేదలకు అన్యాయం జరగనివ్వొద్దని, ఈ ప్రక్రియ పట్ల అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేశారు.

'సర్'ను ఒక ఎన్నికలా తీసుకోండి: మీనాక్షి పేదలు, నిరక్షరాస్యులకు సర్ మీద అవగాహన లేకపోవచ్చని, ఎన్నికల సమయంలో గ్రామాల్లో ఎలాంటి జాగ్రత్తలు తీసుకుంటామో.. ఇప్పుడూ అదే అప్రమత్తతతో ఉండాలని మీనాక్షి నటరాజన్ సూచించారు. పార్టీ నేతలు, బూత్ లెవల్ ఏజెంట్లు.. గ్రామాల్లో 2002, 2025 ఓటర్ లిస్టులను దగ్గర పెట్టుకుని మ్యాపింగ్ చేయాలన్నారు. అర్హత కలిగిన ఏ ఒక్కరి ఓటూ పోకుండా కాపాడాలన్నారు. మహేశ్ గౌడ్ మాట్లాడుతూ పశ్చిమ బెంగాల్‌లో టీఎంసీ అప్రమత్తంగా లేకపోవడం వల్లే అధికారాన్నే కోల్పోవాల్సి వచ్చిందన్నారు. కాంగ్రెస్ అనుకూల, లౌకికవాద ఓట్లను తొలగించేందుకు బీజేపీ కుట్ర చేస్తోందని, ఈ విషయంలో ఎమ్మెల్యేలు, నియోజక వర్గ ఇన్‌చార్జ్‌లు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.



# ఈసీఈ, ఈఈఈ తదితర బ్రాంచీలపైనా పెరిగిన ఆసక్తి



**క్రైం కౌంటర్ న్యూస్ జూన్ 26:** కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ (సీఎస్‌సీ)తో పాటు ఈ ఏడాది ఈసీఈ, ఈఈఈ బ్రాంచీల సీట్లకు కూడా డిమాండ్ పెరిగింది. ఇంజనీరింగ్ కోర్సుల్లో ప్రవేశాల ప్రక్రియ కొద్దిరోజుల్లో ప్రారంభం కానుంది. ఈ క్రమంలోనే మేనేజ్‌మెంట్ కోటా సీట్ల కోసం విద్యార్థుల తల్లిదండ్రులు కళాశాలల యాజమాన్యాలను సంప్రతిస్తున్నారు. గడిచిన కొన్నాళ్లుగా విద్యార్థుల తొలి ప్రాధాన్యంగా కంప్యూటర్ సైన్స్ (సీఎస్ఈ) ఉంటోంది. అయితే, తాజాగా మారిన పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని మిగిలిన బ్రాంచీల్లోనూ చేరేందుకు విద్యార్థులు ఆసక్తి చూపిస్తున్నారు. కంప్యూటర్ సైన్స్‌తో పాటు ఈసీసీ, ఈఈఈ సీట్ల గురించి కూడా విద్యార్థుల తల్లిదండ్రులు వాకబు చేస్తున్నారని నగర పరిధిలోని ప్రముఖ ఇంజనీరింగ్ కాలేజీ ప్రిన్సిపాల్ తెలిపారు.

ఇతర కోర్సులపైనా ఆసక్తి

కంప్యూటర్ సైన్స్ (సీఎస్ఈ)లో చేరేందుకు గత ఏడాది వంద మందిలో 80 మంది ఆసక్తి చూపితే, ఈ ఏడాది ఆ సంఖ్య 70 వరకూ ఉన్నట్టు ఒక ప్రముఖ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ తెలిపారు. అందులోనూ కంప్యూటర్ సైన్స్ (సీఎస్ఈ) విత్ ఏఐ అండ్ ఎంఎల్, డేటా సైన్స్‌తో కూడిన కోర్సులకు అత్యధికులు ప్రాధాన్యం ఇస్తున్నట్టు చెప్పారు. గడిచిన పదేళ్ల నుంచి కొనసాగుతూ వస్తున్న ట్రెండ్‌లో ఈ ఏడాది స్పష్టమైన మార్పు కనిపిస్తోందని ఆయన వెల్లడించారు. కొంతమంది ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ (ఈసీఈ), ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ (ఈఈఈ) వంటి కోర్సులకు విద్యార్థులు ప్రాధాన్యం ఇస్తున్నారంటున్నారు.

మంచి ఉద్యోగ అవకాశాలు

కంప్యూటర్ సైన్స్ మాత్రమే కాకుండా ఇతర ఇంజనీరింగ్ కోర్సుల్లో చేరే విద్యార్థులకు కూడా మంచి ఉద్యోగ అవకాశాలు లభిస్తున్నాయని నిపుణులు చెబుతున్నారు. ఈసీఈ, ఈఈఈ, కెమికల్, సివిల్, మెకానికల్ ఇంజనీరింగ్ పూర్తిచేసిన విద్యార్థులకు భారీ ప్యాకేజీలతో ఉద్యోగాలు లభిస్తున్నాయంటున్నారు. డ్రోన్ టెక్నాలజీ, ఈవీ వాహనాల తయారీ పెరగడం, చిప్ మాన్యుఫ్యాక్చరింగ్ ఇండస్ట్రీలు, టెలీ కమ్యూనికేషన్, ఎంబాడెడ్ సిస్టమ్స్ విస్తృతంగా రావడంతో ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ పూర్తిచేసిన విద్యార్థులకు భారీ వేతనాలతో ఉద్యోగ అవకాశాలు లభిస్తున్నట్టు చెబుతున్నారు. సివిల్ ఇంజనీరింగ్ పూర్తిచేసిన వారికి నిర్మాణ రంగంలో, మెకానికల్ ఇంజనీరింగ్ పూర్తిచేసిన విద్యార్థులకు ఫ్యాబ్రికేషన్ సంస్థలతోపాటు కార్ల కంపెనీలు, వెహికల్ మానుఫ్యాక్చరింగ్ రంగాల్లో, జియో ఇంజనీరింగ్ పూర్తిచేసిన విద్యార్థులకు మైనింగ్ సంస్థలు, వాటర్ లెవెల్స్ అనాలసిస్ సంస్థల్లో ఉద్యోగాలు దక్కుతున్నట్టు చెబుతున్నారు.

నైపుణ్యాలు అవసరం

ఇంజనీరింగ్‌లో ఏ కోర్సులో చేరినా విద్యార్థులు అదనపు నైపుణ్యాలను నేర్చుకోవడంపై దృష్టి సారించాలి. అప్పుడే మంచి అవకాశాలను అందిపుచ్చుకోవచ్చు.కంప్యూటర్ సైన్స్ విద్యార్థులు ఏఐ, మెషిన్ లెర్నింగ్, డేటా అనలటిక్స్ వంటి అంశాల్లో నైపుణ్యం సాధిస్తే భారీ వేతనాలతో ఉద్యోగాలు సాధించేందుకు అవకాశం ఉంది.

సీటుకు భారీగా వసూలు

నగర పరిధిలోని ప్రముఖ ఇంజనీరింగ్ కాలేజీలు మేనేజ్‌మెంట్ కోటాలో కంప్యూటర్ సైన్స్, కంప్యూటర్ సైన్స్ విత్ ఏఐ అండ్ ఎంఎల్, ఈసీఈ సీట్లకు భారీగా ఫీజులను వసూలు చేస్తున్నాయి. మేనేజ్‌మెంట్ కోటాలో ఏడాదికి రూ.2.5 లక్షలు నుంచి రూ.3 లక్షల వరకు వసూలు చేస్తున్నాయి. అంటే నాలుగేళ్లకు పది లక్షల నుంచి రూ.12 లక్షల వరకు తీసుకుంటున్నాయి. ఇప్పటికే ప్రముఖ కాలేజీల్లో మేనేజ్‌మెంట్ కోటాలో కీలక బ్రాంచ్‌లకు చెందిన సీట్లు అయిపోయాయని చెబుతున్నారు. ఇంజనీరింగ్ ప్రవేశాల ప్రక్రియ ప్రారంభం కాకముందే తమ సీట్లు కన్ఫార్మ్ చేసుకునేందుకు విద్యార్థులు తల్లిదండ్రులు ఆసక్తి చూపిస్తుండడంతో డిమాండ్ పెరుగుతోంది.

## అనకాపల్లిలో లోతట్టు ప్రాంతాలు జలమయం

**క్రైం కౌంటర్ న్యూస్ జూన్ 26:** అనకాపల్లి పట్టణంతోపాటు కశింకోట, అనకాపల్లి మండలాల్లోని పలు గ్రామాల్లో శుక్రవారం సాయంత్రం ఉరుములతో భారీ వర్షం కురిసింది. సుమారు గంటపాటు కురిసిన వర్షంతో లోతట్టు ప్రాంతాల రహదారులు జలమయమయ్యాయి. ఆర్టీసీ కాంప్లెక్స్ ఆవరణ చెరువును తలపించింది. విజయరామరాజుపేట రైల్వే అండర్‌బ్రిడ్జి కింద నీరు నిలిచిపోవడంతో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. దీంతో వాహనాలను లక్ష్మీదేవిపేట రైల్వే గేటు మీదుగా మళ్లించారు. డ్రైనేజీ కాలువలు పొంగడంతో మురుగుతో చెత్తాచెదారం రహదారులపై పేరుకుపోయింది. దీంతో పాదచారులు, ద్విచక్ర వాహనదారులు ఇబ్బంది పడ్డారు.

## హమాలీ ఆవిర్భావ సభకు ముఖ్య అతిథిగా హాజరుకావాలని కేటీఆర్‌ను ఆహ్వానించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**క్రైం కౌంటర్ న్యూస్ జూన్ 26:** ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాజీ మంత్రి, బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ని మర్యాదపూర్వకంగా కలిసి, జూలై 7న మల్లాపూర్‌లోని వీఎన్ఆర్ గార్డెన్ లో నిర్వహించనున్న హమాలీ ఆవిర్భావ సభకు ముఖ్య అతిథిగా హాజరై సభను విజయవంతం చేయాలని ఆహ్వానించారు. ఈ సందర్భంగా హమాలీ కార్మికుల సంక్షేమం, వారి సమస్యలు, సంఘం చేపడుతున్న కార్యక్రమాల గురించి కేటీఆర్ కి వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి , హమాలీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు హమాలీ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పారదర్శక ఓటర్ల జాబితాయే ప్రజాస్వామ్యానికి పునాది-ఉప్పల్ మాజీ కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డి పిలుపు





**క్రైం కౌంటర్ న్యూస్ జూన్ 26:** ఉప్పల్ డివిజన్ 330,336,338,349,350 బూత్ లో"సర్" కార్యక్రమాన్ని శుక్రవారం మాజీ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి పరిశీలించారు. భారత ఎన్నికల సంఘం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన (సర్ ) ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఉప్పల్ మాజీ కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డి పిలుపునిచ్చారు. పారదర్శక ఓటర్ల జాబితాయే ప్రజాస్వామ్యానికి పునాదిగా మారుతుందన్నారు. సర్ తో నిజమైన ఓటర్లకు ఎలాంటి ఇబ్బందీ లేకుండా చూసుకోవాలి సూచించారు. ఉప్పల్ డివిజన్ లో ప్రారంభమైన సర్ ను శుక్రవారం రజితపరమేశ్వర్ రెడ్డి ఉప్పల్ డివిజన్ పరిధిలోని క్షేత్ర స్థాయిలో పరిశీలించి బీఎల్ఓలకు, బీఎల్ఏలకు తగు సూచనలు చేశారు.

సర్ ప్రక్రియ యొక్క ప్రాముఖ్యత...

రాష్ట్రంలో ఎన్నికల సంఘం చేపట్టిన ఈ కార్యక్రమం అత్యంత కీలకమైనదని ఈ సందర్భంగా రజిత పరమేశ్వర్ రెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , టీపీసీసీ అధ్యక్షులు మహేష్ గౌడ్ ల ఆదేశాల మేరకు మనం ఈ ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో పూర్తి బాధ్యతతో భాగస్వాములు కావాలని సూచించారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అనేది సామాన్యుడికి ఉన్న అతిపెద్ద ఆయుధమన్నారు. పారదర్శకంగా - నిష్పక్షపాతంగా సర్ సవరణ జరిగేలా అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

ఉప్పల్ డివిజన్ లో ప్రక్రియ అత్యంత పారదర్శకంగా, నిష్పక్షపాతంగా సాగేలా బి ఎల్ ఏలు అందరూ క్షేత్రస్థాయిలో అప్రమత్తంగా ఉండాలన్నారు. ఒక్క ఓటు కూడా పోకుండా చూసుకోవాలని కోరారు. అర్హులైన, నిజమైన ఒక్క ఓటరు పేరు కూడా పొరపాటున కూడా ఓటర్ల జాబితా నుండి తొలగిపోకుండా అధికారులు జాగ్రత్తలు తీసుకునేలా మన ఏజెంట్లు నిరంతరం పర్యవేక్షించాలన్నారు. ఓటర్ల సవరణ లేదా నమోదు ప్రక్రియలో సామాన్య ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, వారికి సులభంగా అవగాహన కల్పించేలా మనం సహాయపడాలన్నారు. బాధ్యతలు మన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, ముఖ్యంగా బూత్ లెవల్ ఏజెంట్లు ప్రతి బూత్ పరిధిలో ఇళ్లను సందర్శించి ఓట్ల వివరాలను పరిశీలించాలన్నారు. కార్యక్రమంలో ఉప్పల్ డివిజన్ సీనియర్ నాయకులు ఈగ ఆంజనేయులు ముదిరాజ్ ,లింగంపల్లి రామకృష్ణ, సల్ల ప్రభాకర్ రెడ్డి, తుమ్మల దేవి రెడ్డి, అలుగుల అనిల్, అల్వాల్ భాస్కర్, జనగాం రామకృష్ణ, సురేష్, లక్ష్మణ్, బాలరాజ్, అశ్విని, మహంకాళి రాజు,రంగుల శేఖర్, ప్రశాంత్ రెడ్డి, శేఖర్ రెడ్డి, నాగూర్ భాష, విజయ్, పావని, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు

## మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి




**క్రైం కౌంటర్ న్యూస్ జూన్ 26:** అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని సిద్దిపేటలోని బీసీ సంక్షేమ వసతి గృహంలో శుక్రవారం విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మహిళా పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ దుర్గ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మాదకద్రవ్యాల వల్ల కలిగే దుష్ప్రభావాలు, వాటి నివారణ చర్యలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ దుర్గ మాట్లాడుతూ యువత, విద్యార్థులు మాదక ద్రవ్యాల బారిన పడి తమ భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని సూచించారు. క్షణిక ఆనందం కోసం అలవాటు పడే ఈ వ్యసనాలు శారీరక, మానసిక ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపడమే కాకుండా కుటుంబాలకు కూడా ఇబ్బందులు కలిగిస్తాయని తెలిపారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత లక్ష్యాలను సాధించాలని, మాదకద్రవ్యాలకు పూర్తిగా దూరంగా ఉండాలని సూచించారు. అలాగే తమ పరిసరాల్లో ఎవరైనా మాదకద్రవ్యాలకు సంబంధించిన కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లు తెలిసినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. కార్యక్రమం ముగింపులో విద్యార్థులందరితో మాదకద్రవ్యాల వ్యతిరేక ప్రతిజ్ఞ చేయించి, డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి తమ వంతు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేయించారు.

## సర్ దరఖాస్తుల పంపిణీ అవగాహన కార్యక్రమం లో పాల్గొన్న రామంతపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మొహమ్మద్ రఫీక్





**క్రైం కౌంటర్ న్యూస్ జూన్ 26:** రామంతాపూర్ డివిజన్‌లో నిర్వహించిన సర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ) దరఖాస్తుల పంపిణీ కార్యక్రమంలో రామంతాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మొహమ్మద్ రఫీక్ పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి ప్రజలకు ఓటరు జాబితా సవరణ, కొత్త ఓటరు నమోదు, చిరునామా మార్పులు మరియు ఇతర వివరాల నవీకరణకు సంబంధించిన సర్ అప్లికేషన్ ఫారమ్‌లను అందజేస్తూ అవగాహన కల్పించారు. ప్రతి అర్హుడైన పౌరుడు తన ఓటు హక్కును వినియోగించుకునేలా, ఓటరు జాబితాలో పేరు నమోదు అయ్యేలా ప్రజలకు మార్గనిర్దేశనం చేస్తూ ప్రజాస్వామ్య బలోపేతానికి తన వంతు కృషి చేస్తున్నారు.

ఓటు హక్కు ప్రతి పౌరుడి గౌరవం సర్ ఫారమ్‌ల ద్వారా ప్రతి అర్హుడికి ఓటరు గుర్తింపు ప్రజల హక్కుల కోసం నిరంతరం నాయకుడు మొహమ్మద్ రఫీక్ శ్రమిస్తున్నారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు సీనియర్ కాంగ్రెస్ నాయకులు గంగపుత్ర భాస్కర్, మహమ్మద్ షకీల్, గాయత్రి గౌడ్, అంబిక, మహేష్, మొహమ్మద్ సాదిక్, మహమ్మదీ, ఇషం స్వామి, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పోచమ్మ దేవాలయానికి 1,16,000 విరాళం అందించిన సౌదరి బ్రదర్స్



**క్రైం కౌంటర్ న్యూస్ జూన్ 26:** బొల్లారం డివిజన్ పరిధిలో నూతనంగా నిర్మిస్తున్న పోచమ్మ నాగులమ్మ దేవాలయ నిర్మాణం లో భాగంగా దివంగత సౌదరి ఆగం రెడ్డి కొడుకులు సౌదరి రజినీకాంత్ రెడ్డి, సౌదరి ఉదయ్ కాంత్ రెడ్డి, ఒక లక్ష 16 వేల విరాళాన్ని నిర్వాహకులకు అందజేశారు. అమ్మవారి ఆలయ నిర్మాణంలో తమ వంతు సహకారం అందించినందుకు సంతోషంగా ఉందని ప్రతి ఒక్కరు సుఖసంతోషాలతో ఉండాలని ఈ సందర్భంగా వారు కోరారు కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి కొలన్ బాల్రెడ్డి, బీరప్ప తదితరులు పాల్గొన్నారు.

## హబ్సిగూడలో జోరుగా కొనసాగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియ

-ఎస్ఐఆర్‌లో పాల్గొన్న జిల్లా యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు కంది శ్రవణ్ కుమార్ రెడ్డి

-అన్ని బూత్ లలో ఇంటింటికీ తిరిగి ఓటర్లకు ఎస్ఐఆర్ ఫారాలను అందజేస్తున్న బీఎల్వోలు.





**క్రైం కౌంటర్ న్యూస్ జూన్ 26:** హబ్సీగూడ డివిజన్‌లోని అన్ని బూత్‌లలో రెండో రోజు ఎస్ఐఆర్ ప్రక్రియ జోరుగా కొనసాగుతోంది. ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి సూచనల మేరకు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు కంది శ్రవణ్ కుమార్ రెడ్డి హబ్సీగూడలో జరుగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియను స్వయంగా పరిశీలించారు. వివిధ బూత్‌లలో జరుగుతున్న ఎస్ఐఆర్ ప్రాసెస్‌పై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. అర్హత గల ఏ ఒక్కరి ఓటు కూడా తొలగించకుండా ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులను కోరారు. 239 బూత్ లో హబ్సీగూడ డివిజన్ ప్రెసిడెంట్ గన్నారం విజయ్ కుమార్ పాల్గొన్నారు. వివిధ బూత్ లలో స్వయంగా కాంగ్రెస్ పార్టీ బూత్ ఏజెంట్లు ఇంటింటికీ తిరిగి ఎస్ఐఆర్ ఫారాలను అందజేశారు. 249లో మురళీ కృష్ణ ముదిరాజ్, 246లో వాసు నాయక్, 245లో మాలు నాయక్, 237లో సాయి కుమార్, 244లో సుమన్ నాయక్, 243లో రంజిత్‌తో పాటు కాంగ్రెస్ నాయకులు గుండు రాజన్న, శివ తదితరులు పాల్గొన్నారు. ఉప్పల్ ఏఎంసీ స్వప్న హబ్సీగూడ డివిజన్ లో జరుగుతున్న ఎస్ఐఆర్ ప్రాసెస్ ను స్వయంగా పరిశీలించారు. బీఎల్వో ఇన్‌ఛార్జ్ రామిరెడ్డి , హబ్సిగూడ వార్డ్ ఇన్‌ఛార్జ్ కిరణ్ కుమార్ రెడ్డి , బీఎల్వో ఆఫీసర్లు రేవతి,లక్ష్మి, రాము యాదవ్, మురళీధర్, శివ, లీలావతి, నాగమణి లు ఇంటింటికీ తిరిగి ఓటర్లకు ఎస్ఐఆర్ ఫారాలను అందజేశారు.

## మహిళల హామీలన్నీ గాలికొదిలిన కాంగ్రెస్ ప్రభుత్వం: బొబ్బానవత రెడ్డి



**క్రైం కౌంటర్ న్యూస్ జూన్ 26:** ఎన్నికల సమయంలో ఆరు గ్యారెంటీల పేరుతో మహిళలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని మాజీ కార్పొరేటర్ బొబ్బానవత రెడ్డి విమర్శించారు. మహిళలను కోటీశ్వరులను చేస్తామని చెప్పిన ప్రభుత్వం నేడు కేవలం రూ.300 విలువైన చీరలు పంపిణీ చేస్తూ వారి ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తోందని ఆమె అన్నారు.చందానగర్ డివిజన్ కైలాష్‌నగర్‌లో మహిళా భవనం కోసం కేటాయించిన 4,000 గజాల ప్రభుత్వ భూమిని విద్యుత్ శాఖ ఆక్రమించుకోవడంపై స్థానిక ఎమ్మెల్యే సమాధానం చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు మహిళా భవనాల నిర్మాణానికి ఇచ్చిన హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు.డ్వాక్రా మహిళలతో పాటు అర్హులైన నిరుపేద మహిళలందరికీ చీరలు పంపిణీ చేయాలని, ఇందిరమ్మ ఇళ్లను కేటాయించాలని, మహాలక్ష్మి పథకం, తులం బంగారం, విద్యార్థినులకు స్కూటీలు సహా ఆరు గ్యారెంటీలన్నింటినీ వెంటనే అమలు చేయాలని బొబ్బానవత రెడ్డి డిమాండ్ చేశారు.ప్రభుత్వం నెల రోజులలోగా స్పందించకపోతే మహిళలను ఏకం చేసి నియోజకవర్గవ్యాప్తంగా పెద్దఎత్తున ఆందోళనలు, ధర్నాలు, నిరసన కార్యక్రమాలు చేపడతామని ఆమె హెచ్చరించారు.

## మేస్త్రీ కార్మికులకు కేంద్ర ప్రభుత్వ పథకాలు అందేలా కృషి చేస్తాం: రవికుమార్ యాదవ్



**క్రైం కౌంటర్ న్యూస్ జూన్ 26:** మసీద్ బండలోని బీజేపీ కార్యాలయంలో శ్రీ సాయి మేస్త్రి సంఘం అధ్యక్షులు, సభ్యులు బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జి రవికుమార్ యాదవ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి మేస్త్రీ కార్మికులకు అండగా నిలవాలని, కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి అర్హుడికి అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ సందర్భంగా రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ, శ్రీ సాయి మేస్త్రి సంఘం ఏర్పాటు కావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. నియోజకవర్గంలోని మేస్త్రీ కార్మికులందరూ ఐక్యంగా ఉండి సంఘం ద్వారా తమ హక్కులు, సంక్షేమ పథకాలను పొందాలని సూచించారు.కేంద్ర ప్రభుత్వ ఈ-శ్రమ్ కార్డు కలిగిన కార్మికులు రూ.2 లక్షల వరకు ప్రమాద బీమా ప్రయోజనం పొందవచ్చని తెలిపారు. అలాగే ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన కింద సంవత్సరానికి రూ.436 ప్రీమియం చెల్లిస్తే, బీమాదారుడు మరణించిన అనంతరం నామినీకి రూ.2 లక్షల ఆర్థిక సాయం అందుతుందని వివరించారు. అదేవిధంగా ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజనలో సంవత్సరానికి రూ.20 చెల్లిస్తే ప్రమాదవశాత్తు మరణం లేదా శాశ్వత అంగవైకల్యం సంభవించినప్పుడు బీమా ప్రయోజనాలు లభిస్తాయని చెప్పారు.అర్హులైన ప్రతి ఒక్కరికీ కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని, ఎలాంటి సమస్య వచ్చినా భారతీయ జనతా పార్టీ కార్మికులకు అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాదాపూర్ కంటెస్టెడ్ కార్పొరేటర్ రాధాకృష్ణ యాదవ్, శ్రీ సాయి మేస్త్రి సంఘం అధ్యక్షులు విశ్వేశ్వర్ రావు, పూర్ణ, దీపాల కొండయ్య, రోశయ్య, వెంకటేశ్వర్లు, అంకమ్మరావు, సామ్యులు తదితర సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుల సమావేశం పోస్టర్ ఆవిష్కరణ




**క్రైం కౌంటర్ న్యూస్ జూన్ 26:** :జులై 3 న ఎల్బీనగర్ లోని చింతలకుంట మల్లికార్జున నగర్ లోని కమ్యూనిటీ హాల్ లో జరిగే తెలంగాణ ప్రభుత్వ గుర్తింపు కమిటీ కి నియోజకవర్గం లోని అన్నీ రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలంగాణ ఉద్యమకారుల హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు రొక్కం లక్ష్మారెడ్డి, ప్రధానకార్యదర్శి రుద్రాల స్వామి తెలిపారు. ఈమేరకు సంబంధిత కార్యక్రమం వాల్ పోస్టర్ ను గుర్తింపు కమిటీ సభ్యుడు మోతే శోభన్ రెడ్డి చేతులమీదుగా ఆవిష్కరింపజేసినట్లు తెలిపారు. ఈసమావేశానికి ఉద్యమకారులు హాజరై జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు డబ్బికార్ మధు, ఉపాధ్యక్షులు సభావట్ మోహన్ నాయక్, లంబు దేవేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ భగాయత్ లో నిర్వహించిన సర్ కార్యక్రమంలో పాల్గొన్న టిఆర్ఎస్ సీనియర్ నాయకులు మేకల మధుసూదన్ రెడ్డి









**క్రైం కౌంటర్ న్యూస్ జూన్ 26:** స్ ఐ ఆర్ కార్యక్రమంలో భాగంగా ఉప్పల్ భగాయత్ హెచ్ఎండిఏ లేఔట్, రాజ్ నగర్ కాలనీ, సరస్వతి నగర్ కాలనీలో సర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) కార్యక్రమంనిర్వహించారు.ఉప్పల్ బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు మేకల మధుసూదన్ రెడ్డి స్థానిక బి ఎల్ ఓ లతో కలసి ఓటర్ల ఇంటింటికి తిరిగి గణన ఫారాలు అందించి సర్ పై అవగాహన కల్పించడం జరిగింది.సర్ యొక్క ముఖ్య ఉద్దేశం మరణించిన వారి ఓట్లు, శాశ్వతంగా వేరొక దగ్గరికి వెళ్లిన వారి ఓట్లు,నకిలీ ఓట్లు, తొలగించి అదేవిధంగా అర్హులైన వారందరి ఓట్లు విస్మరించకుండా పారదర్శకంగా సర్ నిర్వహించాలని తెలిపారు. ముఖ్యంగా క్షేత్రస్థాయిలో ప్రతి ఒక్క ఓటును పరిశీలించి పొరపాటున కూడా అర్హులైన ఏ ఒక్క ఓటర్ పేరు కూడా జాబితా నుండి తొలగిపోకుండా చూడాలని సంబంధిత అధికారులను కోరారు.

## మాదకద్రవ్యాల రహిత సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి





**క్రైం కౌంటర్ న్యూస్ జూన్ 26:** అంతర్జాతీయ మాదకద్రవ్యాల నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకొని సిద్దిపేట పోలీసు శాఖ ఆధ్వర్యంలో నియోజకవర్గం ములుగు మండలంలోని ఆర్‌వీఎం మెడికల్ కళాశాలలో శుక్రవారం విద్యార్థులు, యువతకు మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సిద్దిపేట కమిషనరేట్ అదనపు డీసీపీ (పరిపాలన) కుశాల్కర్ మాట్లాడుతూ మాదకద్రవ్యాల వల్ల కేవలం ఒక వ్యక్తి మాత్రమే కాకుండా వారి కుటుంబం, సమాజం కూడా తీవ్రంగా నష్టపోతుందని అన్నారు. సిద్దిపేట జిల్లాలో మత్తు పదార్థాల విక్రయాలు, వినియోగాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని స్పష్టం చేశారు. డ్రగ్స్ సరఫరా లేదా వినియోగానికి సంబంధించిన సమాచారం అందిన వెంటనే కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనపై నిరంతరం నిఘా ఉంచాలని, యువతను మత్తు పదార్థాలకు దూరంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలను ఎవరైనా వినియోగిస్తున్నట్లు తెలిసిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ (ఏఆర్) సుభాష్ చంద్రబోస్, గజ్వేల్ రూరల్ సీఐ రవిరాజు, గజ్వేల్ పట్టణ ఇన్‌స్పెక్టర్ రవికుమార్, తొగుట సీఐ లతీఫ్, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ, జగదేవ్‌పూర్ ఎస్ఐ కృష్ణారెడ్డి, ములుగు ఎస్ఐ రఘుపతి, ఆర్‌వీఎం మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్, డీన్, కళాశాల యాజమాన్య ప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## 10వ మొహర్రం సందర్భంగా ఏక్-మినార్ మసీదులో ఘనంగా ఇఫ్తార్ విందు - - హాజరైన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఇర్షాద్ ఖాన్ (ఉప్పల్ ఖాన్)





**క్రైం కౌంటర్ న్యూస్ జూన్ 26:** 10వ మొహర్రం సందర్భంగా ఉప్పల్ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం సమీపంలోని ఏక్-మినార్ మసీదులో మసీదు కమిటీ ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో ప్రత్యేక ఇఫ్తార్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం ఉపవాసదారులు, మసీదుకు విచ్చేసిన ముస్లిం సోదరుల కోసం ఆతిథ్యపూర్వకంగా ప్రత్యేక విందు (డిన్నర్)ను ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఇర్షాద్ ఖాన్ (ఉప్పల్ ఖాన్) హాజరై మసీదు కమిటీ సభ్యులు, ముస్లిం పెద్దలు, యువకులను ఆప్యాయంగా కలుసుకొని 10వ మొహర్రం సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం, పరస్పర గౌరవం మరియు ఐక్యత మరింత బలపడాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా ఇర్షాద్ ఖాన్ మాట్లాడుతూ, మొహర్రం త్యాగానికి, ధర్మానికి, మానవతా విలువలకు ప్రతీక అని, ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ప్రేమ, ఐక్యత, సహోదర భావాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. మసీదు కమిటీ చేపడుతున్న సేవా కార్యక్రమాలను ఆయన అభినందిస్తూ, భవిష్యత్తులో కూడా ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలు కొనసాగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మసీదు కమిటీ అధ్యక్షులు మొహమ్మద్ అలీ, ఉపాధ్యక్షులు మక్దూమ్ గౌసియన్, కోశాధికారి నసీర్, షేక్ ఫరూక్, బాబా భాయ్, రఫీక్, మొహ్సిన్, ఫాసీ, సమద్, షేక్ నజీర్, అతౌల్లా, షకీల్ తదితర కమిటీ సభ్యులు, స్థానిక ముస్లిం పెద్దలు, యువకులు మరియు అధిక సంఖ్యలో ముస్లిం సోదరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# సినిమా



## తెలుగులో తోపు కమెడియన్.. ఎవరంటే..

తమిళ చిత్ర పరిశ్రమలో విజయవంతమైన దర్శకుడిగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న డైరెక్టర్ భారతీరాజా కన్నుమూశారు. ప్రస్తుతం ఆయన వయసు 84 సంవత్సరాలు. గత కొంత కాలంగా వృద్ధాప్య సమస్యలతో బాధపడుతున్న ఆయన బుధవారం ఉదయం తుది శ్వాస విడిచారు. ఆయన మరణపై సినీ, రాజకీయ ప్రముఖులు సంతాపం వ్యక్తం చేశారు. అయితే మీకు తెలుసా.. ? డైరెక్టర్ భారతీరాజా హీరోగా పరిచయం చేసిన ఒక నటుడు ఆ తర్వాత తెలుగులో ఫేమస్ కమెడియన్ గా రాణించారు. సహాయ నటుడిగా, ప్రతినాయకుడిగా, హాస్య నటుడిగా.. ఇలా వైవిధ్యమైన పాత్రలతో మెప్పించారు. ఆయన మరెవరో కాదు.. కమెడియన్ సుధాకర్. ఒకప్పుడు తెలుగులో తోపు నటుడు. చాలా కాలంగా అనారోగ్య సమస్యలతో ఇండస్ట్రీకి దూరంగా ఉంటున్నారు. సుధాకర్ భారతిరాజా దర్శకత్వం వహించిన 'కిజిష్కాకే పోగుం రైల్' తూర్పు వెళ్లే రైలు సినిమాతో తమిళ చిత్ర పరిశ్రమకు హీరోగా పరిచయమయ్యారు. 1970వ దశకం చివర్లో విడుదలైన 'కెజాకే పోగుమ్ రైల్' సినిమా సుధాకర్ సినీ కెరీర్‌లో పెద్ద మలుపు. పల్లెటూరి నేపథ్యానికి తగ్గట్టు అతని నటన సినిమాకి ఎమోషనల్ పవర్‌ని పెంచింది. ఈ చిత్రం ఒక సంవత్సరానికి పైగా థియేటర్లలో ప్రదర్శించారు. అలాగే అనేక భాషలలో ఈ చిత్రాన్ని రీమేక్ చేశారు. ఈ సినిమా ఘనవిజయం సాధించడంతో సుధాకర్ తమిళ సినిమా యువ కథానాయకులలో ఒకరిగా ఎదిగారు. 'మణిధారిల్ ఇత్తని నిరంగల', 'ఇనికుం ఇలమై', 'మంతోప్పు కిలియే', 'పొన్ను ఊరుకు పుదుసు', 'నిరం మరత పూక్కల్', 'సువర్ ఇల్లా చిత్రంగ్', 'ఎంగా ఊరు రాసతి', 'ఒరుతి మతం' వంటి విజయవంతమైన చిత్రాలలో ఆయన హీరోగా నటించి మెప్పించారు.

1990ల ప్రారంభంలో సినిమా ట్రెండ్ మారడంతో, హీరో అవకాశాలు తగ్గిపోవడం మొదలయ్యాయి. దాంతో సుధాకర్ సహాయ పాత్రలు, హాస్య పాత్రలపై దృష్టి సారించారు. భారతీరాజా మృతిపై సుధాకర్ స్పందిస్తూ ఎమోషనల్ అయ్యారు. "నా మొదటి సినిమా 'కెళఖే పోగుం రైల్' ద్వారా భారతిరాజా సార్ నాకు జీవితాన్ని ఇచ్చారు. ఆయన మరణం నాకు చాలా బాధ కలిగిస్తోంది. నేను 'నిరం మారత పూక్కల్', 'కెళఖే పోగుం రైల్', 'కల్లకుల్ ఈరం' వంటి తమిళ చిత్రాలలో సుమారు 15 నుంచి 20 చిత్రాలలో నటించాను. నాకు జీవితాన్ని ఇచ్చిన భారతిరాజా మరణం నాకు చాలా బాధ కలిగిస్తోంది. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటున్నాను," అని అంటూ భావోద్వేగానికి గురయ్యారు. చాలా కాలంగా సుధాకర్ సినిమాలకు దూరంగా ఉంటున్న సంగతి తెలిసిందే.



## వైట్ షుగర్ వర్సెస్ బ్రౌన్ షుగర్.. ఆరోగ్యానికి ఏది మంచిదో తెలుసా?



తయారీ విధానం... తెల్ల చక్కెర బ్రౌన్ షుగర్ రెండూ చెరకు రసం నుండే తయారవుతాయి. తెల్ల చక్కెరను తయారు చేసే ప్రక్రియలో దానిలోని 'మొలాసిస్' అనే జిగట ద్రవాన్ని పూర్తిగా తొలగించి శుద్ధి చేస్తారు. అయితే, బ్రౌన్ షుగర్‌లో ఈ మొలాసిస్‌ను అలాగే ఉంచుతారు లేదా తెల్ల చక్కెరలో మొలాసిస్‌ను కలిపి తయారు చేస్తారు. ఈ మొలాసిస్ కారణంగానే బ్రౌన్ షుగర్‌కు ఆ గోధుమ రంగు బెల్లం వంటి ప్రత్యేకమైన రుచి వస్తుంది.

పోషక విలువలు... పోషక పరంగా చూస్తే, ఈ రెండింటి మధ్య మీరు ఊహించినంత పెద్ద తేడా ఏమీ లేదు. బ్రౌన్ షుగర్‌లో మొలాసిస్ ఉండటం వల్ల అందులో స్వల్ప మొత్తంలో కాల్షియం, పొటాషియం ఐరన్ వంటి ఖనిజాలు ఉంటాయి. అయితే, ఇవి ఎంత తక్కువ మొత్తంలో ఉంటాయంటే, వీటి వల్ల శరీరానికి ప్రత్యేకమైన ఆరోగ్య ప్రయోజనాలేవీ కలగవు. కేలరీల విషయానికి వస్తే.. ఒక టేబుల్ స్పూన్ తెల్ల చక్కెరలో 16 కేలరీలు ఉంటే, బ్రౌన్ షుగర్‌లో 15 కేలరీలు ఉంటాయి. అంటే బరువు తగ్గాలనుకునే వారికి ఈ రెండింటి మధ్య పెద్దగా తేడా ఉండదు.

ఆరోగ్య ప్రభావం... బ్రౌన్ షుగర్ మధుమేహ బాధితులకు సురక్షితం అనేది ఒక పెద్ద అపోహ మాత్రమే. వాస్తవానికి, తెల్ల చక్కెర బ్రౌన్ షుగర్ రెండూ రక్తంలోని చక్కెర స్థాయిలను ఒకే విధంగా పెంచుతాయి. మధుమేహం ఉన్నవారు లేదా స్థూలకాయంతో బాధపడేవారు చక్కెర ఏదైనప్పటికీ దానిని మితంగా తీసుకోవడం లేదా పూర్తిగా దూరంగా ఉండటమే శ్రేయస్కరం. బేకింగ్‌లో విభిన్నమైన రుచి కోసం బ్రౌన్ షుగర్‌ను ఎంచుకోవచ్చు కానీ, కేవలం ఆరోగ్య దృక్కోణం నుండి అది తెల్ల చక్కెర కంటే గొప్పదేమీ కాదు. రంగు మారినంత మాత్రాన చక్కెరలోని తీపి లేదా దాని వల్ల కలిగే అనారోగ్య ముప్పు మారదు. ఆరోగ్యకరమైన జీవితానికి రంగుతో సంబంధం లేకుండా చక్కెర వినియోగాన్ని తగ్గించడమే ఏకైక మార్గం.

గమనిక: ఈ సమాచారం పోషకాహార నిపుణుల విశ్లేషణలు ఆరోగ్య నివేదికల ఆధారంగా రూపొందించబడింది. ఇది కేవలం అవగాహన కోసం మాత్రమే. మధుమేహం లేదా ఇతర ఆరోగ్య సమస్యలు ఉన్నవారు తమ డైట్ విషయంలో డాక్టర్ లేదా డైటీషియన్ సలహాలను పాటించడం అత్యవసరం.

## తెల్ల జామ, ఎర్ర జామ.. హెల్త్‌కి ఏది బెస్ట్?

మధుమేహంతో బాధపడేవారు ఎర్ర జామ తినాలా? లేదా రోగ నిరోధక శక్తి కోసం తెల్ల జామ తీసుకోవాలా? ఇటువంటి సందేహాలు చాలామందికి ఉంటాయి. ఆరోగ్య నిపుణులు డాక్టర్ ఆదర్శ గౌడ వెల్లడించిన వివరాల ప్రకారం, ఈ రెండు రకాల జామకాయలు మన శరీర అవసరాలకు అనుగుణంగా వేర్వేరు ప్రయోజనాలను అందిస్తాయి. ఎర్ర జామలోని లైకోపీన్ గుండెకు ఎలా మేలు చేస్తుంది? తెల్ల జామ మహిళల ఆరోగ్యానికి ఎలా ఉపయోగపడుతుంది? ఈ రెండు రకాల జామకాయల మధ్య ఉన్న పోలికలు, భేదాలేంటో తెలుసుకుందాం..తెల్ల జామ: రోగ నిరోధక శక్తికి రారాజు

జామకాయ ఏ రంగులో ఉన్నా దానిలోని పోషకాలు శరీరానికి మేలు చేస్తాయి. అయితే, మీరు తీసుకునే జామకాయ రకం మీ ఆరోగ్య లక్ష్యాలపై ఆధారపడి ఉంటుంది. తెల్ల జామకాయలు ఎంతో రుచిగా, తీయగా ఉంటాయి. వీటిలో స్టార్చ్, గింజలు మరియు చక్కెర శాతం ఎక్కువే. ఇందులో ఉండే విటమిన్ సీ రోగ నిరోధక శక్తిని పెంపొందించడంలో అత్యుత్తమంగా పనిచేస్తుంది.

పీరియడ్స్ సమయంలో వచ్చే నొప్పి నుంచి ఉపశమనం కలిగించడంలో తెల్ల జామ సహాయపడుతుంది. ఇది చర్మ కణాలకు హైడ్రేషన్‌ని అందించి, చర్మం తాజాగా ఉండేలా చేస్తుంది. ఇందులోని యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు క్యాన్సర్ ముప్పును తగ్గించడంలో తోడ్పడతాయి.ఎర్ర జామ: షుగర్ పేషెంట్లకు వరం





ఎర్ర జామకాయలో నీటి శాతం ఎక్కువగా ఉంటుంది, చక్కెర మరియు స్టార్చ్ తక్కువగా ఉంటాయి. ఇందులోని ఎరుపు రంగుకు కారణం 'లైకోపీన్' అనే శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్. ఇందులో చక్కెర కంటెంట్ తక్కువగా ఉండటం వల్ల షుగర్ ఉన్నవారికి ఎర్ర జామ చాలా మంచిది. ఎర్ర జామలోని లైకోపీన్ గుండెకు రక్షణగా నిలుస్తుంది. ఇది చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరచడమే కాకుండా, విటమిన్ ఏ మరియు ఒమేగా-3, 6 ఫ్యాటీ ఆమ్లాలను కలిగి ఉంటుంది. ఫైబర్ పుష్కలంగా ఉండటం వల్ల జీర్ణక్రియ మెరుగుపడి, బరువు తగ్గాలనుకునే వారికి ఇది చక్కని ఎంపిక.

తీసుకోవాల్సిన జాగ్రత్తలు

జామకాయలు ఆరోగ్యానికి మంచివే అయినప్పటికీ, కొన్ని సందర్భాల్లో జాగ్రత్త అవసరం. ఒకవేళ మీరు రక్తంలో చక్కెరను తగ్గించే మందులు వాడుతుంటే, జామ తినే ముందు వైద్యుడిని సంప్రదించడం మంచిది. అలాగే, ఏదైనా శస్త్రచికిత్స జరిగిన తర్వాత వెంటనే జామ పండ్లు తినకూడదు, ఎందుకంటే ఇది రక్తస్రావం అయ్యే ప్రమాదాన్ని పెంచుతుంది మరియు గాయం మానడం ఆలస్యం కావచ్చు. ఆరోగ్య అవసరాలకు అనుగుణంగా తెల్ల జామ లేదా ఎర్ర జామను ఎంచుకోండి. తెల్ల జామ రోగ నిరోధక శక్తికి బెస్ట్ అయితే, ఎర్ర జామ డయాబెటిస్, గుండె ఆరోగ్యానికి మేలు చేస్తుంది. సహజ సిద్ధమైన ఈ జామ పండ్లతో మీ ఆరోగ్యాన్ని సంరక్షించుకోండి!

## మందార టీతో ఎన్నో లాభాలు

ఇంటర్నెట్ డెస్క్: వేసవిలో అధిక వేడి, చెమటలు, అలసట కారణంగా చాలా మంది ఒత్తిడి, చిరాకు, తలనొప్పి, జీర్ణ సమస్యలతో ఇబ్బంది పడుతుంటారు. అలాంటి సమయంలో సహజసిద్ధమైన చల్లదనాన్ని ఇచ్చే పానీయాలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. ఈ క్రమంలో మందార టీ ఆరోగ్యానికి మేలు చేసే మంచి ఎంపికగా మారింది. ఆయుర్వేదంలో కూడా మందారాన్ని ఔషధ గుణాలున్న మొక్కగా భావిస్తారు. ఎర్ర మందార పువ్వులతో చేసే ఈ టీ శరీరాన్ని తేలికగా ఉంచి, వేసవి వేడి వల్ల కలిగే అసౌకర్యాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది.ఒత్తిడి, అలసట తగ్గింపు

వేసవిలో శరీరం త్వరగా అలసిపోవడం సాధారణం. మానసిక ఒత్తిడి కూడా పెరుగుతుంది. మందార టీ తాగితే మనసుకు ప్రశాంతత లభించి, శరీరానికి రిలాక్స్ కలుగుతుందని చెబుతున్నారు. దీని తేలికపాటి సువాసన, రుచి మూడ్‌ను ఫ్రెష్‌గా ఉంచడంలో సహాయపడతాయి.

రక్తపోటు, గుండె ఆరోగ్యానికి మేలు

అధిక రక్తపోటుతో బాధపడేవారికి మందార టీ ఉపయోగకరమని నిపుణులు చెబుతున్నారు. ఇది రక్తనాళాలను సడలించి రక్తప్రసరణను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. అలాగే ఇందులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి గుండె ఆరోగ్యాన్ని కాపాడటంలో సహాయపడతాయి.

బరువు తగ్గించడంలో ఉపయోగం

బరువు తగ్గాలని ప్రయత్నిస్తున్నవారికి కూడా మందార టీ మంచి ఎంపికగా భావిస్తున్నారు. ఇది శరీర జీవక్రియను మెరుగుపరచి, అదనపు నీరు, ఉప్పును బయటకు పంపడంలో సహాయపడుతుంది. కేలరీలు తక్కువగా ఉండటంతో డైట్ ఫాలో అయ్యేవారు కూడా దీన్ని తీసుకోవచ్చు.

మధుమేహం, రోగనిరోధక శక్తికి మద్దతు

కొన్ని అధ్యయనాల ప్రకారం మందార టీ ఇన్సులిన్ స్పందనను మెరుగుపరచడంలో సహాయపడవచ్చని చెబుతున్నారు. అలాగే రోగనిరోధక శక్తిని పెంచి, కాలేయ ఆరోగ్యానికి కూడా మేలు చేస్తుందని నమ్మకం ఉంది.



మందార టీ తయారీ విధానం

ఎండిన మందార పువ్వులను వేడి నీటిలో 5 నుంచి 7 నిమిషాల పాటు నానబెట్టాలి లేదా మరిగించాలి. తర్వాత వడకట్టి తాగాలి. రుచికోసం తేనె లేదా కొద్దిగా నిమ్మరసం కలుపుకోవచ్చు. అయితే ఏదైనా మూలికా పానీయాన్ని తరచుగా తీసుకునే ముందు ఆరోగ్య నిపుణుల సలహా తీసుకోవడం మంచిది. ముఖ్యంగా గర్భిణీలు, తక్కువ రక్తపోటు ఉన్నవారు జాగ్రత్తగా ఉండాలి.

Published by katikala Vara Prasad. Owned by katikala Vara Prasad. Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006.published at HNo:21-119 west ibrahimpatnam,krishna andhrapradesh 521456Editor. Katikala Vara Prasad.RNI APTEL/25/A2844. Ph:9849707349 . email:kvp6858@gmail.com.